# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక


TELUGU DAILY

కామారెడ్డి | గురువారం, | పేజీలు : 8
సంపుటి : 2 సంచిక : 219 | జూన్ 6, 2024 | వెల : రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI



### 12న బాబు...

## ప్రమాణస్వీకారం



అమరావతి: ఈ నెల 12న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని హోదాలో నరేంద్ర మోదీ కూడా హాజరయ్యే అవకాశం ఉంది. ఈ నెల 9న ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం చేయనున్నారు. అనంతరం 12న చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి హాజరు కానున్నారు. తొలుత ఈ నెల 9నే చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే 9న ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ ప్రమాణ స్వీకారం చేస్తున్నందున ఒకే రోజు రెండు కార్యక్రమాలకు వీలుపడదని భావించి చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని ఈ నెల 12కి మార్చినట్లు సమాచారం. ప్రధాని ప్రమాణ స్వీకారానికి ఎన్‌డిఏలోని భాగస్వామ్య పక్షాల నేతలంతా హాజరు అవుతున్నందున చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూడా హాజరవుతారు.

# తెలంగాణలోనూ షిండే ప్రయోగం...!




**హైదరాబాద్:** మహారాష్ట్రలో కుట్రతో శివసేనను, ఎన్సీపీని చీల్చి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశామని మోదీ భావించారని కానీ, లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల తిరస్కారానికి గురై మొహం చూపించలేని పరిస్థితి తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మహారాష్ట్రలో మాదిరిగా తెలంగాణలోనూ ప్రయోగం చేస్తారేమో చూడాలని వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఉగాది పచ్చడి మాదిరిగా కొంత తియ్యగా, కొంత పుల్లగా, కొంత చేదుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఫలితాలు అనుకూలంగా వచ్చినా, తాము ఆశించిన స్థాయిలో సీట్లు రాలేదని చెప్పారు. మల్కాజిగిరి సిట్టింగ్ ఎంపీ స్థానం ఓడిపోయినా, అదే పరిధిలోని కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానం గెలిచామని చెప్పారు. మహబూబ్‌నగర్‌లో ఓటమిపై స్పందిస్తూ.. తాను రాష్ట్రానికి ముఖ్యమంత్రినని, పీసీసీ అధ్యక్షుడినని, కాబట్టి రాష్ట్రంలో ఏ సీటు గెలిచినా, ఓడినా పూర్తి బాధ్యత తనదేనని స్పష్టంచేశారు. వంద రోజుల్లో ఐదు గ్యారెంటీలను అమలు చేశామని, పార్లమెంట్ ఎన్నికలను వంద రోజుల పాలనకు రెఫరెండంగా భావిస్తామని చెప్పామని గుర్తుచేశారు. 2019లో కాంగ్రెస్ మూడు స్థానాల్లో గెలువగా ఈసారి ఎనిమిది సీట్లు గెలిచామని, కంటోన్మెంట్ ఉప ఎన్నిక ద్వారా అదనంగా మరో ఎమ్మెల్యే సీటు వచ్చిందని చెప్పారు.

## 'రేవంత్.. వెకిలి మాటలు చాలు': ఈటల



హైదరాబాద్: దేశంలో ఇండియా కూటమి అధికారం చేపడుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెకిలి మాటలు మాట్లాడుతున్నారని మల్కాజ్‌గిరి ఎంపి స్థానం నుంచి విజయం సాధించిన బిజెపి నేత ఈటల రాజేందర్ మండిపడ్డారు. అటువంటి వెకిలి మాటలు ఇకనైనా ఆపాలని చురకలు వేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, నితీష్‌లు బీజేపీతో పొత్తు పెట్టుకొని ఎన్నికల్లో పోటీ చేశారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అలాంటప్పుడు వారిని మీరు కలుస్తామని మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఈటల అన్నారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లోని రాష్ట్ర బిజెపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో ఐదేళ్లు సంపూర్ణంగా సంకీర్ణ ప్రభుత్వం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. మోదీని తెలంగాణ ప్రజలు ఆశీర్వదించారన్న ఈటల రాజేందర్ అధికార కాంగ్రెస్ పార్టీకి బీజేపీయే ప్రత్యామ్నాయమని ఓటర్లు తీర్పు చెప్పారని పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి సొంత నియోజకవర్గం, పాలమూరులో రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు. లోక్ సభ ఎన్నికల్లో యావత్ తెలంగాణ మోదీ మూడోసారి ప్రధాని కావాలని బిజెపికి ఓటు వేశారన్నారు. బిజెపి అభ్యర్థులను నిండు మనసుతో ఆశీర్వదించారని తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో బిజెపి ఓటు బ్యాంకు 35 శాతానికి పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం సహాయ సహకారాలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరిస్తే వెంటపడి పని చేయిస్తామన్నారు. స్వతంత్ర భారత దేశ చరిత్రలో నెహ్రూ తర్వాత మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపడుతోంది మోదీ మాత్రమేనని అన్నారు.

## టిడిపికి కీలక పదవులు



హైదరాబాద్ : కేంద్రంలో మూ డోసారి ఎన్డీఏ ప్రభుత్వం కొలువుదీరనుంది. గ తంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వాలు ఏర్పడినప్పటి కీ బిజెపికి సంపూర్ణమైన మెజార్టీ ఉండటంతో మిత్రపక్షాలకు పెద్దగా ప్రాధాన్యత లభించేది కా దు. ఈ కారణంగా గత ప్రభుత్వంలో తెలుగు రాష్ట్రాల నుంచి ఒక్క కిషన్‌రెడ్డి మాత్ర మే కేంద్ర మంత్రిగా ఉన్నారు. ఎపి నుంచి ఎవరూ లేరు. ఐ దేళ్ల పాటు కేంద్ర మంత్రి లేని రాష్ట్రంగా ఎపి ఉ ం ది. కేంద్రంలో ఈ సారి టిడిపి కీలక పాత్ర పో షించబోతోంది. కింగ్ మేకర్ తరహాలో ప్రభు త్వం నిలబడటానికి టిడిపి మద్దతు కీలకం కా వడంతో చంద్రబాబునాయుడు టిడిపి కోసం కీలకమైన పదవుల్ని అడిగుతున్నారని ఢిల్లీ వ ర్గాలు చెబుతున్నప్పటికీ, లోక్ సభ స్పీకర్ పదవితో పాటు మూడు కేంద్రమంత్రి పదవుల్ని చంద్ర బాబు అడుగుతున్నట్లుగా హస్తిన మీడియా వర్గాలు జోరుగా ప్రచారం చేస్తున్నాయి. కేంద్రమంత్రి పదవులు వస్తే టిడిపి నుంచి రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ వంటి పేర్లు ప్రముఖంగా తెరపైకి వచ్చే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే లావు కృష్ణదేవరాయులు సైతం కేంద్ర మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్నట్లు తెలిసింది.

## 17వ లోక్‌సభ రద్దు



న్యూఢిల్లీ: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ బుధవారం 17వ లోక్‌సభను రద్దు చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ఫలితాల అనంతరం పరిసమాప్తం అయింది. ఈ దశలో ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యపు కేంద్ర మంత్రి మండలి సలహా మేరకు రాష్ట్రపతి ప్రస్తుత లోక్‌సభను రద్దు చేసినట్లు రాష్ట్రపతిభవన్ వర్గాలు ఆ తరువాత అధికారిక ప్రకటన వెలువరించాయి. బుధవారం మోడీ అధ్యక్షతన కేబినెట్ భేటీ జరిగింది. తక్షణమే సభను రద్దు చేయాలని, రాజ్యాంగయుతంగా తదుపరి సభ ఏర్పాటుకు వీలు కల్పించాలని పేర్కొంటూ కేబినెట్ సలహా వెలువరించింది.

దీనిని రాష్ట్రపతి ఆమోదించారని , రాజ్యాంగంలోని ఆర్టికల్ 85 అధికరణల ప్రకారం తమకు సంక్రమించిన అధికారాల మేరకు సభ రద్దు అయిందని ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత లోక్‌సభ గడువు ఈ నెల 16తో ముగుస్తుంది. ఈ లోగా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు అవుతుంది. బుధవారం ఉదయం ప్రధాని మోడీ రాష్ట్రపతిభవన్‌కు వెళ్లి తమ రాజీనామా పత్రాన్ని సమర్పించారు. దీనిని ఆమోదించిన రాష్ట్రపతి తదుపరి ప్రభుత్వ ఏర్పాటు అయ్యేవరకూ పదవిలో ఉండాలని మోడీకి సూచించారు. ఈ దశలో మోడీ ఆపద్ధర్మ ప్రధాని అయ్యారు. లోక్‌సభ ఎన్నికలలో ఎన్‌డిఎకు మెజార్టీ స్థానాలు వచ్చాయి.

### 30లోపు కెసిఆర్‌ను అరెస్ట్ చేసి...

# నీ పౌరుషం చూపించు



**మెదక్:** మెదక్ లోక్ సభ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఓట్లు బిజెపికి బదిలీ కావడం వల్లే తాను గెలిచానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను బిజెపి నేత రఘునందన్ రావు ఖండించారు. బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర బిజెపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన రేవంత్ రెడ్డి నా గురించి కానీ, నా పార్టీ గురించి మాట్లాడే ముందు నోరు, ఒళ్లు రెండు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. తాను ఎవరి దయా దాక్షిణ్యాల వల్ల ఎంపీగా గెలవలేదని కేవలం బీజేపీ శ్రేణుల కష్టం, అహంకారపూరిత కేసీఆర్ కుటుంబానికి, హరీశ్ రావు దుర్మార్గపు క్రియలకు మెదక్ పార్లమెంట్ ప్రజలు ఇచ్చిన తీర్పు వల్లే మెదక్‌లో తన గెలుపు సాధ్యమైందని రఘునందన్ రావు అన్నారు. 8 స్థానాల్లో కాంగ్రెస్ గెలిచిందని మరి ఆ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఓట్లు కాంగ్రెస్‌కు బదిలీ అయ్యాయా అని ప్రశ్నించారు. మెదక్‌లో సొంత పార్టీని రేవంత్ రెడ్డి గెలిపించుకోలేపోయారని ధ్వజమెత్తారు. హరీశ్ రావు అనే వ్యక్తి తనకు ఒక్క ఓటు వేయించిందే నిజమైతే ఏ గుడికి పిలుస్తావో, ఏ బడికి పిలుస్తావో పిలువు, భాగ్యలక్ష్మి అమ్మవారి వద్దకైనా సరే నేను వస్తా, మీ స్నేహితుడు హరీశ్ రావును తీసుకుని రా ప్రమాణం చేద్దామని సవాల్ చేశారు. నీలం మధును బకరాను చేసింది రేవంత్ రెడ్డి, హరీశ్ రావు కాదా అని ప్రశ్నించారు. నీలం మధు మెదక్ జిల్లాలో హరీశ్ రావు శిష్యుడు కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ పౌరుషం నీలో ఉంటే డీసీపీ రాధాకిషన్ రావు ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా జూన్ 30వ తేదీ లోపు కేసీఆర్ ను అరెస్ట్ చేసి నీ తెలంగాణ పౌరుషం చూపించాలని చాలెంజ్ చేశారు. తనకు హరీశ్ రావు మద్దతు ఇవ్వడం ఏమిటని నిలదీశారు. రేవంత్ రెడ్డికి చేతనైతే భుజంగరావు ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా హరీశ్ రావును ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. హరీశ్ రావును కాపాడుతున్నదెవరో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరంలో కుంభకోణం జరిగిందని ఆరోపించారు. ఆ శాఖకు హరీశ్ రావు మంత్రిగా పని చేయలేదా? ఫ్లైట్ లో బిజినెస్ క్లాస్ లో హరీశ్ రావుతో ముచ్చట్లు పెట్టుకుంటూ పోయింది మీరు, హరీశ్ రావా? లేక నేను హరీశ్ రావా? అని రఘునందన్ ప్రశ్నించారు.

### రెఫరెండం అన్నావు..

## ఇప్పుడేం చెబుతావు....?



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో తన పాలనే పార్లమెంటు ఎన్నికలకు రిఫరండం అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఏం సమాధానం చెబుతావని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి నిలదీశారు. రాష్ట్రంలో 14 ఎంపిలు గెలుస్తామని, అందుకు తన పాలనే రిఫరండం అంటూ చేసిన వ్యాఖ్యలకు ఇప్పుడు కేవలం ఎనిమిది స్థానాలకే కాంగ్రెస్ పార్టీ పరిమితమైందని అన్నారు. హైదరాబాద్‌లోని నాంపల్లి బిజెపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల ఫలితాలు తన పాలనకు రెఫరెండం అని రేవంత్ రెడ్డి పలుమార్లు చెప్పారని గుర్తు చేస్తూ ఇప్పుడు ఏం సమాధానం చెబుతావని నిలదీశారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కల్లబొల్లి కబుర్లు, మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చారని కాంగ్రెస్ పార్టీపైనా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపైనా విరుచుకుపడ్డారు. ఆరు గ్యారంటీల్లో ఒకటి తప్ప మిగిలినవి ఏమీ అమలు చేయలేదని అందుకే ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైందని అన్నారు.

### వైసిపి అవినీతి కోటలు బద్దలు కొట్టి

# సుస్థిర ప్రభుత్వ ఏర్పాటు

## : పవన్ కళ్యాణ్



అమరావతి: వైసిపి అవినీతి కోటలు బద్ధలు కొట్టి సుస్థిర ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం చేశామని, జనసేనాని పవన్ కల్యాణ్ అన్నారు. పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ భారీ మెజార్టీతో గెలిచి చరిత్ర సృష్టించామని హర్షం వ్యక్తం చేశారు. ఎంఎల్‌ఏగా సంపూర్ణ జీతం తీసుకుని ప్రతీ రూపాయికి జవాబుదారీతనంగా వ్యవహరిస్తానన్నారు. తాను తప్పు చేస్తే చొక్కా పట్టుకుని నిలదీసే అధికారం ప్రజలకుందన్నారు. జనసేన తరఫున విజయం సాధించిన ఎంఎల్ఏలు, ఎంపీలతో మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో పవన్ బుధవారం సమావేశమయ్యారు. పిఠాపురంలో తన గెలుపునకు కృషి చేసిన వర్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఏ నమ్మకంతో గెలిచామో వారి అంచనాలకు తగ్గట్లే పనిచేస్తామని తెనాలి నియోజవర్గం నుంచి జనసేన తరఫున ఎంఎల్‌ఏగా విజయం సాధించిన నాదెండ్ల మనోహర్ చెప్పారు. భవిష్యత్ లో ప్రజలకు ఏ విధంగా మంచి చేయాలనే అంశాలపై ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. పవన్ కల్యాణ్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామన్నారు. ప్రజలకు మౌలిక సదుపా యాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని కాకినాడ గ్రామీణ నియోజకవర్గం నుంచి ఎంఎల్‌ఏగా విజయం సాధించిన పంతం నానాజీ చెప్పారు. వైసిపిలో జగన్ తప్ప ఎవరూ ఉండరని, అందరూ ఇతర పార్టీల్లోకి వెళ్లిపోతారన్నారు. ప్రధానంగా కాకినాడ పోర్టు నుంచి అక్రమంగా విదేశాలు ఎగుమతి అవుతున్న బియ్యం రవాణపై దృష్టి సారిస్తున్నామన్నారు. వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ విజయం అందరి సమష్టి కృషి అని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు అన్నారు. ఒక పార్టీ 100 శాతం విజయం దేశంలో ఎక్కడా వినలేదని అన్నారు. 21 మంది గెలుపు వెనుక 17 సంవత్సరాల అధ్యక్షుల శ్రమ దాగి ఉందని వెల్లడించారు. ఈ 17 ఏళ్లు ఆయన మానసికంగా, శారీరకంగా ఎన్నో వ్యయప్రయాసలు కోర్చి అందర్నీ విజయపథంలోకి తీసుకువచ్చారన్నారు. పవన్ కళ్యాణ్ అద్భుతమైన వ్యక్తి అన్న నాగబాబు తమకు ఆయన నియోజకవర్గంలో పని చేసే అదృష్టం దక్కిందన్నారు. పిఠాపురంలో పని చేసిన 45 రోజులు ఎంతో నేర్చుకున్నామన్నారు.

## రెండు మూడు రోజుల్లో ఒడిశా సిఎంపై నిర్ణయం: బీజేపీ

భువనేశ్వర్ : ఒడిశాకు తదుపరి ముఖ్యమంత్రి ఎవరవుతారు? అన్న ఊహాగానాలు సాగుతుండగా, బీజేపీ పార్లమెంటరీ బోర్డు ఒకటి రెండు రోజుల్లో దీనిపై నిర్ణయం తీసుకుంటుందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మన్మోహన్ సమాల్ బుధవారం వెల్లడించారు. విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారాల ర్యాలీ సందర్భంగా బెర్హంపూర్‌లో ప్రధాని మోడీ కొత్త బీజేపీ ముఖ్యమంత్రి జూన్ 10 న ప్రమాణస్వీకారం చేస్తారని ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. ప్రధాని మోడీ ఆలోచనల ప్రకారం ఒడియా సంస్కృతిసంప్రదాయాలకు విలువనిచ్చే నేతయే తదుపరి ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. ప్రజలు బీజేపీ హామీలను విశ్వసించారని, కొత్త ప్రభుత్వం వాటి అమలుకు తప్పనిసరిగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఒడిశాలో విజయంపై బీజేపీ మొదటి నుంచి నమ్మకంతో ఉందని, బిజూ జనతా దళ్ ప్రభుత్వం అవినీతిమయం కావడంతో విసిగిపోయిన ప్రజలు బీజేపీకి పట్టం కట్టారన్నారు. బీజేడీ ప్రభుత్వం అమలు చేస్తున్న బిజూ స్వస్త కల్యాణ్ యోజన (బిఎస్‌కెవై) పథకానికి బదులు కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కేర్ స్కీమ్‌ను అమలు చేయడమే కొత్త ప్రభుత్వం ప్రధాన ఎజెండాగా వివరించారు.

## సంపాదకీయం

గురువారం, జూన్ 6, 2024

# పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

1972 లో యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ద్వారా ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఏర్పాటు చేయబడింది. 1972 జూన్ 5 వ తేది నుంచి 16 వ తేది వరకు మానవ పర్యావరణంపై ఐక్యరాజ్యసమితి సమావేశం అయింది. పర్యావరణ పరిరక్షణ సదస్సు లో వాతావరణ మార్పులను గమనిస్తూ తగు చర్యలు చేపట్టాల్సిన అవసరముందని గుర్తించారు. 1973 లో మొదటిసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ప్రపంచ పర్యావరణ దినోత్సవమును జూన్ 5 తేదిన వేర్వేరు నగరాలలో విభిన్న రీతులలో అంతర్జాతీయ వైభవంగా జరుపుకుంటున్నారు. పర్యావరణాన్ని రక్షించటానికి ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలు, వివిధ రకాలైన కాలుష్యాలను నియంత్రించటానికి, అదే విధంగా కాలుష్య దుష్ప్రభావాలను తగ్గించటానికి పర్యావరణ పరిరక్షణకు వివిధ చట్టాలను అమలు చేస్తున్నాయి. అదే విధంగా మన దేశంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కాలుష్య నివారణ చర్యలకై పలు చట్టాలను రూపొందించి అమలు జరుపుతున్నది. అనాలోచిత మానవ చర్యల వల్ల కలుగుతున్న ప్రకృతి విధ్వంసాన్ని నిలువరించాలన్న బృహత్తర లక్ష్యంతో పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రకృతి నియమాలకు విరుద్ధంగా మనిషి చేస్తున్న పనుల వల్ల భూగోళం అ మితంగా వేడెక్కిపోతోంది. శిలాజ ఇంధనాలను విచ్చలవిడిగా వాడడం వల్ల వాయుకాలుష్యం పెచ్చు మీరుతోంది. పట్టణాలు, నగరాల నుంచి వెలువడుతున్న వ్యర్థాలతో పర్యావరణ కాలుష్యం పెరిగిపోతోంది. వ్యవసాయంలో రసాయనాలు విచ్చలవిడిగా వాడుతూ పదికాలాల పాటు పది లంగా చూసుకోవాల్సిన భూమిని నిస్సారంగా మార్చుతున్నాం. తరిగిపోయే వనరులకు బదులు, తరగని, పునర్వినియోగించుకోగల వనరుల ఆధారంగా జరిగే అభివృద్ధే సుస్థిరా భివృద్ధి. ఇదే ధరిత్రికి సుస్థిర భవిష్యత్తును చేకూరుస్తుంది. సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి. పంచభూతాలలో ఒకటిగా, భారతీయ సంస్కృతిలో భూమి భూదేవతగా భావించబడి, పూజింప బడడం కనిపిస్తుంది. భూమి పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా, కనీసం హాని కలిగించకుండా ఉంటే చాలు. ఇందుకోసం అవగాహన అవసరం. అటు పర్యావరణం, వాతావరణంతో పాటు ఇటు జీవన శైలిలోనూ మార్పులతో భూ పరిరక్షణపై అవగాహన కోసం కూడా ప్రత్యేక కార్యక్రమాలు అవసరమవుతున్నాయి. వ్యవసాయం కోసం విచ్చలవిడిగా వాడుతున్న రసాయనాలు భూమిని నిస్సారంగా, నిర్జీవంగా మార్చేస్తున్నాయి.

జీవం కోల్పోయిన నేలలో దిగుబడులూ నాసిగానే ఉంటాయి. దీర్ఘకాలంలో దిగుబడులు మరీ తగ్గిపోయి ఆహార సంక్షోభాలకు దారితీసే ముప్పు పొంచి ఉందని ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి ఆలివర్ డి షుట్టర్ గుర్తించారు. పర్యావరణ అనుకూల వ్యవసాయ విధానాల వైపు మళ్లడం తప్ప మరో మార్గం లేదని నివేదించారు. వ్యవసాయంలో రసాయనాలు వాడే విధానాలను ప్రపంచవ్యాప్తం చేయడంలో కీలకపాత్ర వహించింది అమెరికా. ధరిత్రి దినోత్సవం పేరిట పర్యావరణ పరిరక్షణ ఉద్యమం కూడా అమెరికాలోనే ప్రారంభం కావడం విశేషం. 50 ఏళ్ల క్రితం ఏప్రిల్ 22న గేలార్డ్ నెల్సన్ నేతృత్వంలో కాలుష్యకారక విధానాలకు నిరసనగా జనం ఉవ్వెత్తున ఉద్యమించారు. భారత ప్రభుత్వం 1981వ సంవత్సరంలో "వాయుకాలుష్య చట్టాన్ని ప్రవేశపెట్టింది. 1986వ సంవత్సరంలో "పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని కూడా అమలులోకి తెచ్చింది. మొత్తం పరిశ్రమలను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నాలుగు తరగతులుగా విభజించింది. ఆయా పరిశ్రమల నుండి వెలువడే కాలుష్య కారకాలను అనుసరించి అత్యధిక కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఎరుపు వర్గంగాను, మధ్యస్తంగా కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నారింజ వర్గంగాను, తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఆకుపచ్చ వర్గంగా, కాలుష్యానికి ఆస్కారమివ్వని వాటిని తెలుపువర్గంగా వర్గీకరించింది. పరిశ్రమల నుంచి వెలువడే పొగ, బూడిద, విషవాయువులు వంటి వాటిని ఫిల్టర్లతో వడపోసి మాత్రమే వాతావరణంలోకి వదలాలి.

# టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మానుక ప్రవీణ్ ఆధ్వర్యంలో సంబురాలు




**తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్ 05** : కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి మానుక ప్రవీణ్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు బుధవారం సంబురాలు జరుపుకున్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులు విజయదుందుభి మోగించి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా టపాసులు కాల్చి, కేక్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మానుక ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కనీ విని ఎరగని రీతిలో పెద్ద మెజారిటీతో గెలుపొంది, నూతన ప్రభుత్వం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. టిడిపి రథసారథి నారా చంద్రబాబు నాయుడు, యువ నేత నారా లోకేష్ బాబు కృషితో అధికారం చేపట్టి, పాదయాత్రలో ప్రజల కష్ట నష్టాలు తెలుసుకొని ప్రజా యాత్రలో చెప్పిన కార్యక్రమాలను రాబోయే రోజుల్లో టిడిపి చేపట్టుతుందని అన్నారు. కేంద్రంలో కూడా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎన్డిఏ కూటమి ప్రభుత్వము ఏర్పాటు చేస్తారని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు గజ్జల్లి రాజ గణేష్, ఎండి రఫీ ఉద్దీన్, కటకం మహాదేవ్, డాక్టర్ బాదం మోహన్, బాలే మారుతి, అంజయ్య, సిద్దు, ఎండి ఆసిఫ్, శంకర్, రాజేష్, చిల్వేరి మహేశ్వరి, బి.విజయ, ఎల్ రాణి, కే.దివ్య, లలిత, సదుమసుల శాంత, జ్యోతి, లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం





**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి జూన్ 5:** మెదక్ జిల్లా రామాయంపేట మండలం తోనిగండ్ల గ్రామంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడము జరిగినది. ఈ వైద్య శిబిరంలో బీపీ,షుగర్ వరీక్షలు కంటి వరీక్షలతోపాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు,గడ్డలు,కనతులు, థైరాయిడ్ గడ్డలు,గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 110 మందికి షుగర్, బీపీ, పరీక్షలు చేయడం జరిగినది,ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 42 మందిని రిఫర్ రాయడం జరిగింది.వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుంది.ఈ వైద్య శిభిర కార్యక్రమంలో గ్రామసెక్రటరీ మౌనిక,పిల్డ్ అసిస్టెంట్ సిద్దిరాములు ,గ్రామ ప్రజలు మరియు డాక్టర్లు రాజేష్ ,శివకుమార్,ప్రశంషా, నీతిష ,మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి,రాఖేష్ ,శేఖర్ బాబు,సురేఖలు పాల్గొనడం జరిగింది.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

### -గ్రామ పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్



**తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూన్ 05,** పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని చేబర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్ అన్నారు.జూన్ 5 బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణ – మనందరి బాధ్యత కార్యక్రమం నిర్వహించారు.గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,మాజీ ఉప సర్పంచ్ గుర్రాల స్వామి,హౌసింగ్ డిపార్ట్మెంట్ ఏ ఈ రాజేష్ రెడ్డి, హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించే కార్యక్రమ%శీ% చేయడం అభినందనీయమని అన్నారు.భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణాన్ని అందించడం కోసం ప్రకృతిని కాపాడేటువంటి బాధ్యత అందరూ తీసుకోవాలని కోరారు.అలాగే ప్లాస్టిక్ వద్దు పర్యావరణ ముద్దు అనే నినాదంతో గ్రామ ప్రజలందరూ పాటించాలని కోరారు.అనంతరం చేబర్తి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో చెట్లు నాటారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ లలిత,అంగన్వాడీలు రాణి,స్వప్న,గ్రామ నాయకులు చిన్ని కృష్ణ,జయరాం,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.అనంతరం పర్యావరణ పరిరక్షణ కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటిన అటవీశాఖ అధికారులు

### - రామాయంపేట అటవీ శాఖ అధికారి విద్యాసాగర్






**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి జూన్ 5:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. అనంతరం రోడ్డు కిరువైపులా మొక్కలు నాటారు. అనంతరం తొనిగండ్ల, అక్కన్నపేట రిజర్వ్ ఫారెస్ట్ లో పలు రకాల పండ్ల చెట్టును నాటడం జరిగిందని ఆయన తెలిపారు. నేటి మొక్కలే రేపటి వృక్షాలని అన్నారు. చెట్లు ఉంటేనే ప్రాణకోటికి జీవాధారమని ఆయన పేర్కొన్నారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్క పౌరుడి కనీస ధర్మమన్నారు. మొక్కలు చెట్లను సందర్భంగా మనుషులకు కావలసిన మంచి వాతావరణాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కుతుబుద్దీన్, బీట్ ఆఫీసర్ లు, సెక్షన్ ఆఫీసర్లు, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన భాజపా నాయకులు

**తెలంగాణ కెరటం బెజ్జంకి జూన్ 05 :** కరీంనగర్ ఎంపీ గా రెండవ సారి భారీ మెజారిటీతో ఘన విజయం సాధించిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ను బుధవారం రోజున బెజ్జంకి భాజపా నాయకులు కలిసి శాలువా తో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బోయినిపల్లి అనిల్ రావు, సీనియర్ నాయకులు రావుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 200 పండ్ల రకాల చెట్లు నాటిన కేకే 5 గని మేనేజర్ అల్లాఉద్దీన్



**తెలంగాణ కెరటం, జూన్ 05, మందమర్రి**

మందమర్రి కేకే 5 గని యందు వృక్ష ప్రేమీకుడు సిఅండ్ఎండీ బలరాం ఆదేశాల మేరకు కే కే 5 గని యందు గని మేనేజర్ అల్లాఉద్దీన్ అద్వర్యం లో మంకీ ఫుడ్స్ కోర్ట్ కొరకై 200 పండ్ల రకాల చెట్లను నాటారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథి గా ఏరియా ఇంజనీర్ ఏజీఎమ్ నాగరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ని ఉద్దేశించి మేనేజర్ మాట్లాడుతూ పక్షులకు, కోతులకు ఆహారం కొరకై అడవిని వదిలే జనావాసాలు వస్తున్నా క్రమం లో వాటి కొరకై గని ఆవరణలో పండ్ల తోటలు వాటి త్రాగు నీరు కోసం తొట్టెలు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.మొక్కలను పెట్టడమే కాకుండా వాటి సంరక్షణ కూడ ప్రతి ఒక్కరు బాధ్యత గా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో రక్షణఅధికారి రమేష్,అసిస్టెంట్ మేనేజర్ జశ్వంత్, సంక్షేమాధికారి కార్తీక్,పిట్ ఇంజనీర్ నవీన్ ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ బలరాం,గని పిట్ సెక్రెటరీ గాండ్ల సంపత్, వర్కుమెన్ ఇన్స్పెక్టర్ విక్రమ్ సింగ్, ఆఫీస్ సూపెర్డెంట్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కూటమి ఘన విజయం పై హర్షం వ్యక్తం చేసిన - మెదక్ పార్లమెంటు టిడిపి అధ్యక్షులు ఇళ్లేందుల రమేష్

**దుబ్బాక:జూన్05,(తెలంగాణ కెరటం)**

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాల లో తెలుగుదేశం పార్టీ కూటమి 164 సీట్లతో అఖండ విజయం చరిత్రలో నిలిచిపోతుంది అని మెదక్ పార్లమెంటు టిడిపి అధ్యక్షులు ,దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి ఇళ్లేందుల రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇది జగన్ అహంకారానికి, నియంత పాలనకు చెంపపెట్టు అని తెలిపారు.పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు 4వ సారి ముఖ్యమంత్రి గా ప్రమాణ శ్వీకారం సందర్భంగా ముందస్తుగా చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు లో చంద్రబాబు నాయుడు క్రియాశీలక పాత్ర పోషిస్తారని తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కి పాటుబడతారని ఈ సందర్భంగా తెలిపారు.రానున్న రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ముఖ్యపాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు.ఇంతటి ఘన విజయం తో తెలుగుదేశం కూటమిని గెలిపించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు,కూటమి నాయకులకు,కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



## దుబ్బాక,సిద్దిపేట మీదుగా యాదగిరిగుట్ట కు నూతనంగా ఎక్స్ ప్రెస్ బస్సు ప్రారంభం -దుబ్బాక డిపో మేనేజర్ వై.సుఖేందర్ రెడ్డి

**దుబ్బాక:జూన్05,(తెలంగాణ కెరటం)**

సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణం నుండి తేదీ 08-6-2024 నుండి దుబ్బాక,సిద్దిపేట మీదుగా "యాదగిరిగుట్ట"కు ఉదయం: 5 గంటలకు నూతనంగా ఎక్స్ ప్రెస్ బస్సు ప్రారంభించడం జరుగుతుంది అని దుబ్బాక డిపో మేనేజర్ వై.సుఖేందర్ రెడ్డి తెలిపారు.ఇట్టి బస్సు ప్రతి రోజు దుబ్బాక నుండి ఉదయం:5 గంటలకు మరియు సిద్దిపేట నుండి ఉదయం: 6 గంటలకు యాదగిరిగుట్ట నుండి తిరిగి 10.00 గంటలకు సిద్దిపేట కు వస్తుంది. మధ్యాహ్నం 2-30 నిమిషాల కు నడపడడుతుంది అని తెలిపారు.కావున ఇట్టి సదావకాశాన్ని ప్రయాణికులు (భక్తులు) సద్వినియోగం చేసుకొని దుబ్బాక డిపోను ఆదరించాలని దుబ్బాక డిపో మేనేజర్ వై.సుఖేందర్ రెడ్డి కోరుచున్నమన్నారు.



## ప్రజా తీర్పును గౌరవిస్తాం -దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్

**దుబ్బాక:జూన్05,(తెలంగాణ కెరటం)**

మెదక్ లోక్ సభ ఎన్నికల ఫలితాలలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ తెలిపారు. బుధవారం రోజున ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. తెలంగాణలో బిజెపిని గెలిపించడానికి బిఆర్ఎస్ పార్టీ తనకు తాను ఆత్మహుతి అయ్యిందని ఎద్దేవా చేశారు. ప్రజల బాగు కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో దుబ్బాకను అభివృద్ధి పతంలో నడిపించడానికి కృషి చేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ విజయం కోసం నీలం మధు ముదిరాజ్ కి ఓట్లు వేసిన ప్రజలకు, వారి గెలుపు కోసం కష్టపడిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన పేరు పేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నన్నారు.



తెలంగాణ రాష్ట్రంలో
www.telanganakeratam.net
తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు విలేకరులు కావలెను
రాష్ట్రంలో జిల్లా వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా స్టాఫ్ ఫోటోగ్రాఫర్లు,
జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఆర్.సి ఇంఛార్జీలు,
మరియు మండల రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి : 97033 50663

# డాక్టర్ మల్లురవి గెలుపు చారిత్రాత్మకం



**తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి....**

భారీ మెజారిటీతో గెలుపొందిన డాక్టర్ మల్లు రవి కి కాంగ్రెస్ పార్టీ నుండి సోషల్ మీడియా విభాగం నుండి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము వనపర్తి నియోజకవర్గం లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ డాక్టర్ మల్లు రవి ని ఎంపీ ఎన్నికల్లో ప్రజలకు అందుబాటులో ఉండే నాయకున్ని గెలిపించడం జరిగింది కావున వనపర్తి నియోజకవర్గం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం మన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి నియోజకవర్గం లో ఎంపీ ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగింది గుడ్ మార్నింగ్ వనపర్తి అనే పేరుతో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వనపర్తి పట్టణంలో ఉండే మున్సిపల్ పరిధిలో వార్డులు గాని మండలాలు గాని గ్రామాలు గాని పాదయాత్ర చేసుకుంటూ ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో ఎమ్మెల్యే సక్సెస్ కావడం జరిగింది ప్రజలకు ఏ సమస్య వచ్చినా మీ ఇంటి పెద్ద కొడుకు లాగా పనిచేస్తానని ప్రజలకు భరోసా ఇవ్వడం జరిగింది ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందే విధంగా నేను దగ్గరుండి చేస్తానని ప్రజలకు చెప్పడం జరిగింది వనపర్తి నియోజకవర్గంలో ప్రజలకు అన్ని అన్ని వర్గాలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం డాక్టర్ మల్లు రవి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే పాదయాత్ర చేసి భారీ మెజార్టీ తో గెలిపించుకోవడం జరిగింది గత ప్రభుత్వం వనపర్తి నియోజకవర్గం ప్రజలకు ఏమి చేయలేకపోయారు సిసి రోడ్లు గాని అండర్ డ్రైనేజ్ కానీ ఎలక్ట్రిక్ స్తంభాలు కానీ పెన్షన్లు కానీ కొత్త రేషన్ కార్డులు గాని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కానీ గత ప్రభుత్వం చేయలేకపోయింది వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి గత ప్రభుత్వం చేయని పథకాలన్నీ ప్రజల్లోకి తీసుకువెళ్లి రేపు మేము గెలిస్తే మీకు ఈ పథకాలు అమలు చేస్తామని గట్టిగా భరోసా ఇవ్వడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ని గెలిపించుకోవడానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఛాలెంజ్ తీసుకొని అన్ని వర్గాల నాయకులను కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరిని కలుపుకొని పోయి విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు ఎమ్మెల్యే మెగా రెడ్డి నాయకత్వంలో రేపు వచ్చే ఎన్నికల్లో జడ్పిటిసి గాని ఎంపిటిసి గాని సర్పంచులు గాని మున్సిపల్ కౌన్సిలర్స్ గాని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించుకుంటే వనపర్తి అన్ని విధాలుగా అభివృద్ధి పదంలో నడిపించుకోవడం జరుగుతుంది కొంతమంది నాయకులు ఎమ్మెల్యే మెగా రెడ్డి మీద కక్షపూరిత సాధింపులు చేయడం జరిగింది ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎమ్మెల్యే ఎక్కడ తగ్గకుండా మల్లు రవి ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని వనపర్తి నియోజకవర్గం లో 40 డిగ్రీల ఎండలో కూడా లెక్కచేయకుండా పాదయాత్ర చేసి మల్లు రవి గారిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడం జరిగింది మనకు వనపర్తికి ఎమ్మెల్యేగా మెగా రెడ్డి ఉన్నందుకు ఎంతో గర్వపడుతున్నాం నిజాయితీగా పనిచేసే నాయకుడు ఎప్పుడు ప్రజల గుండెల్లో ఉంటాడు అలాంటి నాయకుడు మన వనపర్తి ఎమ్మెల్యే డైనమిక్ లీడర్ తూడి మెగా రెడ్డి ప్రజలకు కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా మీకు నేనున్నానంటూ ధైర్యం ఇచ్చే ఒకే ఒక్క నాయకుడు మేఘా రెడ్డి అలాంటి నాయకుడు కాంగ్రెస్ పార్టీ మేఘా రెడ్డినాయకత్వంలో పనిచేయడం ఎంతో గర్వంగా ఉంది

# ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష

## - తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాలు జారీ

## -జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు





**తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి**

కలెక్టర్ కార్యాలయంలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణపై పరీక్షల అబ్జర్వర్లు మరియు చీఫ్ సూపరింటెండెంట్ అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో 21 కేంద్రాలలో జరగనుందని ఈ పరీక్షలో 8223 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని అన్నారు. పరీక్ష నిర్వహణకు ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను నిర్వహించడం జరిగిందని ప్రతి పరీక్ష కేంద్రంలో టీజీపీఎస్సీ నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థుల సౌకర్యం త్రాగునీరు, మరుగుదొడ్డి, ఫర్నిచర్, విద్యుత్ దరితర సౌకర్యాలను ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా టీజీపీఎస్సీ ఆదేశాల ప్రకారం పరీక్ష నిర్వహణ రోజు నిర్ణీత సమయంలోనే పరీక్ష నిర్వహించాలని పరీక్ష పూర్తయ్యే వరకు పరీక్ష కేంద్రాల నుండి ఎవరికి బయటకు పంపడానికి వీలులేదని అన్నారు. పరీక్ష ముందు అభ్యర్థులను పరీక్ష కేంద్రం మెయిన్ గేటు వద్ద తనిఖీలు చేయాలని, పరీక్ష హాల్లోకి వెళ్లేటప్పుడు మరొకసారి తనిఖీ చేయాలని అన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష హాల్లోకి తీసుకురాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. హాల్ టికెట్ పై ఫోటో లేకపోయినా, పేరు తప్పు పడిన అభ్యర్థుల నుండి అఫిడవిట్ ని తీసుకోవాలని అన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఓఎంఆర్ షీట్లో వారి వివరాలను సరిగా రాశారో లేదో ఇన్విజిలేటర్ల ద్వారా చెక్ చేయించాలని అన్నారు. అంద దివ్యాంగ అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు సహాయకులుగా ఇంటర్మీడియట్ లేదా ఆ లోపు చదివిన వారికి మాత్రమే అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగ్రవాల్, ఇందూరు కళాశాల ప్రిన్సిపాల్ విపి రాజు, అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమావేశం

## - మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం


**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి జూన్ 5:**




మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచర్జ్ రాజి రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన ఓటరు దేవుళ్ళకు కృతజ్ఞతలు.మెదక్ లోక్ సభ ఎన్నికల్లో ప్రజాతీర్పును గౌరవిస్తున్నాము. మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు,అనుబంధ సంఘాల నాయకులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ, మెదక్ జిల్లాలో అహర్నిశలు కృషి చేసిన ప్రతి నాయకుడికి,కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో కష్టపడినా ప్రతి కార్యకర్తలు సముచిత స్థానం కల్పించే విధంగా కృషి చేస్తానని అన్నారు.టిఆర్ఎస్,బిజెపి లోపాయికరి ఒప్పందంతో రఘునందన్ రావు గెలిచిన నీలం మధు ముదిరాజు నైతికంగా విజయం సాధించినట్టే అన్నారు.బిజెపి టిఆర్ఎస్ ఓట్లకు డబ్బు మద్యం పంచి, మతం వాదంతో ఓట్లు సాధించారన్నారు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు కట్టుబడి ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజల్లో తీసుకెళ్లి ఓట్లు అడిగామన్నారు. రఘునందన్ రావు గెలుపు కోసం మాజీ సీఎం కేసీఆర్ హరీష్ రావు తెరచాటు రాజకీయ నడిపించారని ఆరోపించారు. సర్వే సత్యనారాయణ తర్వాత ఇందిర గాంధీ జిల్లాలో అద్భుతమైన ఫలితాలను తీసుకురాడనికి కృషిచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపిసిసి రాష్ట్ర నాయకుడు రవీందర్ రెడ్డి, సుహాసిని రెడ్డి,నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి, సురేష్ నాయక్, మాజీ జెడ్ పి టి సి సభ్యుడు శ్రీనివాస్ గుప్తా,లలిత, నర్సింగ్, నర్సాపూర్ మండల అధ్యక్షుడు మల్లేష్, చిలిపిచెడు మండలం అధ్యక్షుడు నారాయణరెడ్డి, కౌల్చారం మండలం అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,టిపిసిసి మైనార్టీ కార్యదర్శి హకీం,రుస్తుంపేట్ ఎంపీటీసీ అశోక్, నర్సాపూర్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్,రాధ క్రిష్ణ గౌడ్, నర్సాపూర్ పట్టణం వర్కింగ్ ప్రెసిడెంట్ రషీద్, నర్సాపూర్ మండలం మైనారిటీ సెల్ అధ్యక్షుడు అజ్మత్,నర్సాపూర్ మండల ఒబిసిసెల్ అధ్యక్షుడు అశోక్ గౌడ్, శివ్వంపేట్ మండలం యుత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింహ చారి, మల్లేష్ యదవ్,అభికా?న్,రవి గౌడ్,అల్తప్, యుత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరుల పాల్గోన్నారు.

# ప్రజలకు ఉచిత వైద్యం విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## - త్వరలో ఆసుపత్రిలో సీటి స్కాన్ కానీ ఏర్పాటు చేస్తాంఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతి జూన్ 5**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉచిత వైద్యం,విద్య అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట ఏరియా ఆసుపత్రిలో బుధవారం ఉచిత సర్జికల్ క్యాంపు ను ప్రారంభించడం జరిగిందని 5,6 తేదీలలో నిర్వహించే ఉచిత సర్జికల్ క్యాంపు లో ఆపరేషన్ చేయించుకునేందుకు ముందుగానే రిజిస్టర్ చేయించుకున్నారని, బుధవారం రోజు 60 నుంచి 80 మందికి ఆపరేషన్ నిర్వహించాలని టార్గెట్ పెట్టుకున్నామని, ఆసుపత్రిలో అన్ని వసతులు బ్లడ్ బ్యాంక్, ఐ సి యు ఏర్పాట్లు చేయడం జరిగిందని,త్వరలోనే సిటీ స్కాన్ కూడా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లమల ప్రాంతంలో ఉన్న ఏకైక పెద్ద ఆసుపత్రి ఇదేనని ఈ రెండు రోజులపాటు ఏర్పాటుచేసిన సర్జికల్ క్యాంపులో మేజర్ ఆపరేషన్లు కు అవసరమైతే హైదరాబాద్ గాంధీ ఉస్మానియా నీమ్స్ ఆసుపత్రులకు తరలించి ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని అన్నారు. ఈ సర్జికల్ క్యాంపులో దాదాపు 20 మంది పారామెడికల్ సిబ్బంది డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ మహేష్,థియేటర్ అసిస్టెంట్ స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారని, ఇలాంటి క్యాంపులో అచ్చంపేట ఏరియా ఆసుపత్రిలో ఆరు నెలలకు ఒకసారి నిర్వహించాలని నిర్ణయించామని అన్నారు. ప్రజలకు వైద్యం విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు.

# ఎంపీ ధర్మపురి అరవింద్ విజయం ప్రజా విజయం

## - బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్



**తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్ 05 :** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ విజయం ప్రజా విజయమని కోరుట్ల బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ అన్నారు. బుధవారం కోరుట్ల పట్టణంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ధర్మపురి అరవింద్ విజయం వెనుక ప్రతి బీజేపీ నాయకులు, కార్యకర్తల శ్రమ ఉందని అన్నారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా పార్టీ గెలుకోసం వారు కష్టపడ్డ తీరును కొనియడారు. కోరుట్ల నియోజకవర్గములో బీజేపీ ఓటు బ్యాంకు 93,000 వేల మార్కును దాటించి, కోరుట్ల పట్టణంలో 05,వేల పైచిలుకు మెజారిటీ సాధించిన ప్రతి బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జ్ లకు భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకు పెరు పేరున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గ ఫుల్ టైమర్ గా బిజెపి పార్టీకి 24/7 సమయం కేటాయించి కష్టపడిన రాగుల రాజును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యల నవీన్ కుమార్, జిల్లా నాయకులు ఇందూరి తిరుమలవాసు, జక్కుల జగదీశ్వర్, కస్తూరి లక్ష్మి నారాయణ, తులసి కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, గుద్దెటి రాజేందర్, కంటం ఉదయ్, పట్టణ కిసాన్ మోర్చ అధ్యక్షులు ఏళ్ళల నారాయణ రెడ్డి, దళిత మోర్చ అధ్యక్షులు బెక్కం అశోక్, బూత్ అధ్యక్షులు పత్తి సురేష్, దుర్గ ప్రసాద్, తైదల ప్రశాంత్, అక్మల్, చిట్యాల రాజేందర్, వాసం లోకేష్, గుండేటి శివ, కొండ నవీన్, ముల్క మణిరాజ్, నరేష్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి ప్రజలు రేవంత్ రెడ్డికి సరైన సమాధానం చెప్పారు

- అసెంబ్లీ ఎన్నికలకు పార్లమెంట్ ఎన్నికలకు బిజెపి 22 శాతం ఓట్లు అధికం
- ఒక్క శాతం కూడా ఓటు బ్యాంకు పెరగని కాంగ్రెస్
- రాష్ట్రంలో కూడా బిజెపి ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు



**మేడ్చల్ మల్కాజిగిరి, జూన్ 5 (తెలంగాణ కెరటం)**

కాంగ్రెస్ ఐదేళ్ళు పాలన కొనసాగించాలని కోరుకుంటున్నాం. వారంతట వారు కొట్లాట పెట్టుకొని పడిపోతే మేమేం చేస్తాం. ప్రజలకు నచ్చకపోతే గద్దె దింపుతారు. తెలంగాణ ప్రజలు మా మీద పెట్టిన నమ్మకం ఒమ్ము కానివ్వం అని మీడియా సమావేశంలో ఈటెల రాజేందర్ అన్నారు. తెలంగాణ ప్రజానీకానికి శిరస్సు వంచి నమస్కారం తెలుపుతూ. దేశం సురక్షితంగా సుభిక్షంగా ఉండాలన్నా.. ఆత్మగౌరవం నిలబడాలన్నా మోడీకే మా ఓటు అని ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. అసెంబ్లీలో 15 శాతం ఉన్న ఓటు బ్యాంక్ 35 కి పెరిగిందని, కానీ అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టినా, డబ్బులు పంచినా వారి ఓటు శాతం పెరగలేదని గుర్తు చేశారు.. రాబోయే ప్రభుత్వం బీజేపీదే. ఆరునెలల కాలంలోనే ఛీ అనిపించుకున్న సిఎం రేవంత్ మల్కాజిగిరి నా సీటు అని ప్రగల్భాలు పలికారు, ప్రజలు ఎలాంటి తీర్పు ఇచ్చారో చూశారు కదా? ఎన్ని విషప్రచారాలు చేసినా, సిఎం కుటుంబసభ్యులు స్వయంగా డబ్బులు పంచిన భంగపాటు తప్పలేదని తెలిపారు. మా యొక్క 8 మంది ఎంపీలు అనుభవం కలవారని అన్నారు. అదిలాబాద్ ఎంపీ నగేష్ కి అపార అనుభవం ఉందని, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ రెండవ సారి ఎంపి. బండి సంజయ్ కూడా రెండవసారి ఎంపీ 2.12 లక్షల మెజారిటీతో గెలిచారని. మెదక్ లో ఎంపీ రఘునందన్ రావు కూడా కొత్తవాడు కాదు. విశ్వేశ్వర రెడ్డి రెండవసారి ఎంపీ. డీకే అరుణ రెండు సార్లు మంత్రి, నాలుగు సార్లు ఎమ్మెల్యే. కిషన్ రెడ్డి 3 సార్లు ఎమ్మెల్యే , రెండు సార్లు ఎంపీ మంత్రిగా భాద్యతలు నిర్వహిస్తున్నారు. ఎంపీలు అందరూ అపారమైన అనుభవం ఉన్నవారని అన్నారు. ప్రజల అవసరాల దృష్ట్యా కేంద్రం నుండి నిధులు తీసుకురావడమే మా తక్షణ కర్తవ్యం అని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నీ తీరుస్తామని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటపడి పనులు చేయిస్తామని మొన్న రేవంత్ ఇచ్చిన హామీలు అన్నీ నెరవేర్చే దాకా ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. మహిళలకు 2500, పేదలకు ఇల్లు, యువతకు 4 వేల భృతి, బాలికలకు స్కూటీ, 2 లక్షల రుణ మాఫీ, వరికి 500 రూపాయల బోనస్, కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, కొత్త పెన్షన్, పెన్షన్ పెంపు అన్నీ నెరవేర్చే దాకా ప్రజలతో పాటు ఒత్తిడి తెస్తామనీ అన్నారు. తెలంగాణ ప్రజలు మా మీద పెట్టిన నమ్మకం ఒమ్ము కానివ్వమని, పదవులు అలంకారం కోసం కాకుండా పనిచేసి చూపిస్తామని అన్నారు. మీ అందరి నోట్లో నాలుకగా ఉండి, మీ సమస్యల మీద పోరాటం చేస్తామని తెలిపారు. అబ్ కీ బార్ చార్ సౌ పార్.. ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్.. ఇది ప్రజలు ఇచ్చిన నినాదం. ప్రభుత్వం ఏర్పాటుకు 272 సీట్లు కావాలి, మాకు 296 వచ్చాయి. పదేళ్ల తరువాత మిగతా ప్రభుత్వాలు కూలిపోతే మళ్ళీ లేవలేక పోతున్నాయి. కానీ పదేళ్ల తర్వాత కూడా మోడీ ప్రధాని కావాలని ఎన్నుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. మా విజయానికి రెండే రెండు కారణాలు.. రేపటి రోజుల్లో ఈ రాష్ట్రాన్ని పాలించే బాధ్యత మీదే అని సంకేతం ఇచ్చారు. ప్రజలు బాంబుల పేలుళ్లు లేని స్వేచ్ఛ, శాంతి కోరుకున్నారని అన్నారు. మా తక్షణ కర్తవ్యం పేదలకు ఇల్లు, గ్రామీణ రోడ్లు, నేషనల్ హైవేలు, పరిశ్రమలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం. మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేయడం అన్నారు. (గ్రామాల్లో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పని కేంద్ర నిధులతోనే అవుతున్నాయి) స్మార్ట్ సిటీ, అమృత్ నగరాల కింద నిధులు తీసుకువస్తామని, మేము సంకుచితంగా ఉంటామని, ఎవరికి పేరు వచ్చినా ప్రజలకు మేలు చేయడమే మా లక్ష్యం అని ఈటల రాజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి, ఎంఎల్ఏ హరీష్, మాజీ ఎంఎల్ఏ సుభాష్ రెడ్డి, శేఖర్ జీ, ఓ ఎస్ రెడ్డి, సామ రంగారెడ్డి, గిరివర్ధన్ రెడ్డి, అందె బాబన్న, నారాయణ రెడ్డి, సుధాకర్ గాండే, మురలీధర్ గౌడ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# గ్రీన్ చాంపియన్ అవార్డు అందుకున్న మున్సిపల్ కమీషనర్




**తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్ 05 :**

"ప్రపంచ పర్యావరణ దినోత్సవం" సందర్భంగా తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా కోరుట్ల పురపాలక సంఘం "టిజిపిసిబి గ్రీన్ చాంపియన్" అవార్డుకు ఎంపిక కాగా, బుధవారం హైదరాబాద్ లోని ఓ కార్యక్రమంలో టిజిపిసిబి ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీమతి ఏ.వాణీ ప్రసాద్ ఐఏఎస్ చేతుల మీదుగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బి.తిరుపతి గ్రీన్ చాంపియన్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ తిరుపతి మాట్లాడుతూ కోరుట్ల మున్సిపల్ కు టిజిపిసిబి గ్రీన్ చాంపియన్ అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అవార్డు రావడానికి సహకరించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలకు కృత్ఞతలు తెలిపారు.

## శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ప్రత్యేక పూజలో ఖేడ్ ఎమ్మెల్యే



**తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 5**
జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కర్ గెలుపొందిన సందర్భంగా బుధవారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లో మనూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామ శివారులో మంజీర నది ఒడ్డున ప్రసిద్ధి చెందిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి పాల్గొని శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించు కున్నారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు

## భవిష్యత్ తరాలను కాపాడేవి మొక్కలు మాత్రమే





**తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 5**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నారాయణఖేడ్ జూనియర్ సివిల్ జడ్జ్ మరియు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీధర్ మందాని కోర్ట్ ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణాన్ని పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్. నర్సారెడ్డి. అడ్వకేట్ భోజిరెడ్డి. చంద్రశేఖర రావు. సంగమేశ్వర్ రెడ్డి. సాయిలు. డి. ఎస్. పి వెంకట్ రెడ్డి సీఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్సై కోర్టు సిబ్బంది పాల్గొన్నారు

## మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిసిన సురేష్ షెట్కార్



**తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గంప్రతినిధి జూన్ 5**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ వాస్తవ్యులు పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీగా గెలుపొందిన సురేష్ షెట్కార్ బుధవారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సురేష్ షెట్కార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ. జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంత్రావు. జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఏ. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఫెర్టిలైజర్ షాపుల తనిఖీ



**తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( కౌటాల ) : జూన్ 05**
కాగజ్ నగర్ : ఫెర్టిలైజర్ షాపుల తనిఖీ లో భాగంగా బుదవారం కాగజ్‌నగర్ పట్టణంలోని ఫెర్టిలైజర్ షాప్లను కాగజ్‌నగర్ టౌన్ సీఐ శంకరయ్య, వ్యవసాయ అధికారులతో కలిసి పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అమాయక రైతులను మోసం చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారులు, పోలీసులు సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

# సమ్మర్ క్యాంపు ముగింపు క్రీడాపోటీలు నిర్వహించి మెడల్స్ అందజేత



**.తెలంగాణ కెరటం మక్తల్.**
మక్తల్ లక్ష్య అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మే నెల 1 వ తేదీ నుండి జూన్ 5 వరకు నిర్వహించిన సమ్మర్ అథ్లెటిక్స్ క్యాంపు ముగింపు సందర్భంగా మక్తల్ పట్టణంలోని విద్యార్థులకు క్రీడా పోటీలను నారాయణపేట జిల్లా క్రిడలా అధికారి వెంకటేష్ శెట్టి జెండా ఊపి పోటీలను ప్రారంభించారు.. పోటీలో గెలుపొందిన వారికీ మెడల్స్ తో పాటు సర్టిఫికెట్స్ కూడా ఇచ్చారు..ఈ సందర్భంగా క్రిడలా అధికారి వెంకటేష్ మాట్లాడుతూ నిజంగా నాగపూరి రమేష్ సార్ చాలా గొప్ప వ్యక్తి, అలాంటి వారు మన మక్తల్ పట్టణంలో ఒక సెంటర్ ని ఏర్పాటు చేసి ఎంతో మంది మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి మన రాష్టానికి, దేశానికి ఎంతో మంది క్రీడాకారులను అందిస్తున్నారు.మన జిల్లాలో ప్రతి సంవత్సరం కూడా వేసవి కాలంలో క్రీడా క్యాంపులను నిర్వహిస్తూ వస్తున్నాం, ఈ సంవత్సరం కూడా మన పట్టణంలో అథ్లెటిక్స్ సెంటర్ ఇవ్వడం జరిగింది. ఈ క్యాంపు ఒక్క ఉదేశ్యం గ్రామాలలో మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి వారికీ సరియైన శిక్షణ ఇచ్చి వారిని రాష్ట్ర, జాతీయ స్తాయి పోటీలకు పంపడానికి వీలుగా ఉంటుంది.. అని తెలియ జేశారు.. అలాగే కోచ్ జగదీశ్ మాట్లాడుతూ మాలాంటి ఎంతో మంది నిరుద్యోగ యువతకు ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ఒక దిశ నిర్దేశం చేసి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్టాలలో కోచింగ్ సెంటర్స్ ని ఏర్పాటు చేసి వందల మంది క్రీడాకారులకు ఉచితంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు...చివరి నెలలో జపాన్లో జరిగిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ పోటీలో దీప్తి జీవంజి 400 మీటర్ల పరుగులో ప్రపంచ రికార్డు నెలకొపింది... ఈ అమ్మాయి రమేష్ సార్ శిక్షణలో తరువాత జరగబోయే పారా ఒలింపిక్స్ కి అర్హత సాధించింది.... కావున ప్రతి ఒక్కరు కూడా క్రీడలు ఆడండి అని కోచ్ జగదీశ్ తెలిపారు.. ఈ కార్యక్రమం లో కోచ్ జగదీష్, క్రిడలా అధికారి వెంకటేష్ శెట్టి, హన్మంత్, భాస్కర్,శివ శంకర్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు..

# ప్రకృతి పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

**- పరిసరాల విజ్ఞానం కేవలం పాఠ్యాంశంగా కాకుండా విద్యార్థులకు అనుభవ పూర్వకంగా బోధించాలి**

**- అభివృద్ధి పేరుతో జరుగుతున్న ప్రకృతి వినాశనాన్ని నిరోధించేందుకు కృషి చేయాలని పిలుపు**

**- ఏబీవీపీ జిల్లా ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ సురేష్**

**తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి.**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మక్తల్ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా స్థానిక మక్తల్ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ప్రాంగణంలో ఏబీవీపీ నాయకులు మొక్కలు నాటారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ సురేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రకృతి మనకు అందించిన వనరులను మితంగా ఉపయోగించుకుని రాబోయే తరాలకు సురక్షితంగా అందించాలని కోరారు.ప్లాస్టిక్ ఉత్పత్తులు రసాయన ఎరువుల వ్యవసాయం వలన రోజు రోజుకూ కాలుష్యం పెరుగుతుందని వాటి వినియోగాన్ని తగ్గించి కాలుష్య రహిత ఉత్పత్తులు , సేంద్రీయ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని అన్నారు. విద్యార్థులకు అభివృద్ధి పేరుతో జరుగుతున్న ప్రకృతి వినాశనాన్ని నిరోధించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని




పిలుపునిచ్చారు.పరిసరాల విజ్ఞానం కేవలం పాఠ్యాంశంగా కాకుండా విద్యార్థులకు అనుభవంలోకి తెచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు వినయ్ , %వీ=జ% సిబ్బంది శ్రీనివాస్ , అల్తాఫ్ , ఏబీవీపీ సభ్యులు నిహాల్ , సందీప్,శివ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మఖ్తల్ బీమా ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**- 1100 మందికిపైగా చూపు ప్రసాదించిన ఘనత సొంతం**

**- లయన్స్ క్లబ్ మఖ్తల్ భీమా అధ్యక్షుడు బోడ్కె అంబాదాస్ రావు**



**తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి.**
లయన్స్ క్లబ్ సేవా భవనం నందు ఉచిత కంటి వైద్య శిబిరం లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో, లయన్ బి.అంబాదాస్ రావు అధ్యక్షతన లయన్ అనుగొండ శ్రీనివాసులు విజన్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ గారి సహకారంతో నేటితో 12 ఉచిత ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతం కాబడింది, సర్వేంద్రియానం నయనం ప్రధాన%శీ% చూపు లేని వారికి ,కంటి పొరలు ఉన్నవారికి కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి లయన్స్ క్లబ్ మక్తల్ భీమ ద్వారా కంటి శస్త్ర చికిత్సలు చేయించి ఈ సంవత్సరము ఇప్పటివరకు సుమారు 1100 మందికి మక్తల్ నియోజకవర్గం స్థాయిలో చూపుని ప్రసాదించిన ఘనత లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా దక్కింది, నేటి శిబిరంలో డాక్టర్ ప్రమోద్ గారు 110 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా 60 మందికి కంటి పొరలు సమస్యలు ఉన్నట్టుగా గుర్తించి వారిని కంటి ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా రామ్ రెడ్డి లయన్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది ఈ కార్యక్రమంలో సెక్రటరీ లయన్ వాదిరాజ్, డిస్టిక్ చైర్పర్సన్ చంద్రకాంత్ గౌడ్, డిస్టిక్ చైర్ పర్సన్ వి నరేందర్, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ డి.వీ చారి, జాయింట్ సెక్రటరీ లయన్ పృథ్వీరాజ్, లయన్ ఏ సత్యనారాయణ, లయన్ సాయి రమణ, లయన్ జి శరణప్ప పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని గ్రామపంచాయతీ వర్కర్ మృతి

**తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూన్ 5**
కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్ కలాం గ్రామానికి చెందిన గైని సాయిలు రాంపూర్ కలం గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేసేవాడు ఆయన శుక్రవారం రోజున సమీప బంధువులైన వారి పండుగ కోసం వచ్చేది మైసమ్మ వద్దకు వెళ్లి పండుగల పాల్గొని తిరుగు ప్రయాణంలో వస్తూ ఉండగా బాన్సువాడ మండలం సోమేశ్వర్ గ్రామంలో గుర్తుతెలియని వాహనం ఈ కొనడంతో కొమ్ముల్లోకి వెళ్లిపోయాడు సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆయునను నిజామాబాద్ హాస్పిటల్ కి తరలించారు ఆయన ఆరోగ్య పరిస్థితి క్రిటికల్ గా ఉండడంతో నిజామాబాద్ నుండి



హైదరాబాద్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు రెండు రోజులు అక్కడ ట్రీట్మెంట్ నడుస్తుండగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు ఈ విషయాన్ని తెలుసుకున్న రాంపూర్ కలాం గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాజీ సర్పంచ్ మందడి నారాయణరెడ్డి హుటాహుటిన హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కి వెళ్లి శవాన్ని తీసుకొని వచ్చారు అయినా భౌతిక్ గాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వాళ్ళ కుటుంబ సభ్యులకు హామీఇచ్చారు వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు సాయిలు కుటుంబానికి

## జూన్ 9న గ్రూపు -1 ప్రిలిమినరీ పరీక్ష పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 5:**
కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఆయన చీఫ్ సూపర్డెంట్లు,బయోమెట్రిక్ శిక్షణ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. బయోమెట్రిక్ చేసే విధానంపై అధికారులతో శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు. జిల్లాలో 12 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 4792 మంది అభ్యర్థులు జిల్లాలో పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. బయోమెట్రిక్ యంత్రాలు ఒక రోజు ముందు జిల్లాకు వస్తాయని, వాటిని పరీక్షించి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటుతోపాటు పరీక్ష సజావుగా నిర్వహించేందుకు 12 మంది చీఫ్ సూపర్డెంట్ లను, పర్యవేక్షకులను, రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. అధికారులకు పరీక్షకు సంబంధించి సామాగ్రిని అందజేశారు. పరీక్ష కేంద్రంలోకి వచ్చే మహిళ, పురుష అభ్యర్థులను తనిఖీ చేయుటకు పోలీస్ శాఖ ద్వారా తగిన ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని వెల్లడించారు. సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రమోహన్, పరీక్షల రీజనల్ కోఆర్డినేటర్ విజయ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం: ఎస్పీ. శ్రీ. యోగేష్ గౌతమ్ ఐపిఎస్

**తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి.**
మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, గృహహింసకు గురైన ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్ల దగ్గర, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన



ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712670398 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ మే మాసంలో అందిన 05 ఫిర్యాదులలో , 2 పెట్టీ కేసులు, మిగితవి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది, 15 అవగాహన కార్యక్రమాలు, 60 హాట్స్పాట్ చేసినట్లు వివరాలను వెల్లడించారు.

## ఉచిత అన్నదానం కార్యక్రమం పట్ల భక్తుల హర్షం



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూన్ 5):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోగల శ్రీశైల ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో నిర్వహించే ఉచిత అన్నదాన కార్యక్రమం పట్ల ఆలయానికి వచ్చిన భక్తులు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఆలయాన్ని దర్శించి స్వామి వారికి పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు దాదాపు వెయ్యి మంది భోజనం చేశారని ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయం అభివృద్ధితోపాటు ఆలయ ప్రాంగణంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమం పట్ల భక్తులు తమ ఆనందం వ్యక్తం పాలకమండలి పనితీరు పట్ల తమ సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## తాండూరులో యాక్సిడెంట్.. ఒకరి పరిస్థితి విషమం

**తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రతినిధి 6**
తాండూరులో యాక్సిడెంట్.. ఒకరి పరిస్థితి విషమంవికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో బుధవారం అతివేగంతో వెళ్తున్న ఓ కారు బోల్తా కొట్టింది. స్థానికులు తెలిపిన వివరాలు. తాండూరులో జాతీయ రహదారి 167 అభివృద్ధి పనులు సాగుతున్నాయి. ఈ క్రమంలో వేగంగా వచ్చి కారు రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. అయితే కారులోని వారు తాండూరు పట్టణానికి చెందిన సర్దార్, సల్మాన్,



జుబేర్, హైమదా గుర్తించారు. ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు...

## మొక్కల నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం:ఎంపీడీవో నారాయణ



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 5):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం వెల్టూరు గ్రామంలో బుధవారం ఎంపీడీవో నారాయణ గ్రామ అధికారులు గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని పిలుపునిస్తూ బాధ్యతతో మొక్కలు నాటిన వాటిని సంరక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్, టెక్నికల్ అసిస్టెంట్ సింగోటం, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్ ,గుద్ధటీ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏనుమల కొండల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దండోరా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్



**మెట్రో న్యూస్ అచ్చంపేట రూరల్ (జూన్ 5):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనమల రేవంత్ రెడ్డి తమ్ముడు ఏనమల కొండల్ రెడ్డి జన్మదిన సందర్భంగా బుధవారం మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యాము మాదిగ కొండల్రెడ్డిని కలిసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందని, పేద ప్రజలకు విద్య,వైద్యం అందించడంతోపాటు ఎన్నికల్లో వచ్చిన హామీలను త్వరలో నెరవేరుస్తారని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## ఉమ్మడి పాలమూరు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం డాక్టర్ మల్లు రవి గెలుపు పట్ల హర్షం



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 5):** ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ మునగడ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన డాక్టర్ మల్లు రవి నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా గెలవడం చాలా ఆనందదాయకమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు అచ్చంపేట అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండలం దారారం గ్రామంలో డాక్టర్ మల్లురవి గెలుపుతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ మల్లు రవి విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ జాతీయస్థాయిలో పదవులు పొందాలని డాక్టర్ మల్లు రవి ఎంపీగా విజయ కేతనం ఎగరేసారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో మహిళలతో కలిసి డీజే పాటలు మధ్య బొడ్డెమ్మలు, కోలాటాలు, ఆడుతూ బాణాసంచా కాలుస్తూ స్వీట్లు పంచుకున్నారు.

## ఎంపీ కావ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన రేణుక



**తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి జూన్ 5** హైదరాబాదులోని ముఖ్యమంత్రి నివాసంలో సీఎంని కలిసిన అనంతరం.. వరంగల్ ఎంపీగా అఖండ మెజారిటీతో గెలుపొందిన కడియం కావ్య ని కలిసి శుభాకాంక్షలు అందజేసి గ్రామ సమస్యలను చర్చించడం జరిగింది అని అన్నారు. రానున్న రోజుల్లో అటు కడియం శ్రీహరి ఇటు ఎంపీ కడియం కావ్య సహకారంతో ముప్పారం గ్రామ అభివృద్ధిని ప్రగతి పదంలో నడిపించేందుకు నా వంతు ప్రయత్నం కొనసాగుతుంది అని అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్య ల సహకారంతో గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశిస్తూ.. ఆశ భావం వ్యక్తం చేసిన గుంటిపల్లి రేణుక, ముప్పారం పరిరక్షణ సమితి

# ప్లాస్టిక్ నిషేదిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం...గ్రామ కార్యదర్శి బుస్స శ్రీనివాస్




**తెలంగాణ కెరటం/ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి** పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి...కార్యదర్శి బుస్స శ్రీనివాస్ పర్యావరణ సమతుల్యత దెబ్బతింటే మానవాళి మనుగడే ప్రశ్నార్థకం...బుస్స శ్రీనివాస్ వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, కట్ర్యాల గ్రామంలో నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం గ్రామంలోని ప్రతి పౌరుడు పాటుపడాలని పంచాయతీ కార్యదర్శి బుస్స శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అయితే నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కట్ర్యాల గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి వి.విజయ్ కుమార్ అనుమతితో పంచాయతీ కార్యదర్శి బుస్స శ్రీనివాస్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకై గ్రామస్తులకు అవగాహన కల్పించడం కోసం ప్రత్యక్షముగా గ్రామస్థాయి ఉద్యోగులు గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం పర్యావరణ పరిరక్షణ పై గ్రామస్తులకు అవగాహన కల్పించడం కోసం గ్రామస్తులకు తెలియపరిచే విధంగా బ్యానర్స్ తో ప్లకార్డ్స్ తో ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీ తీయడం జరిగినది. అనంతరం ఈ సందర్భంగా కట్ర్యాల గ్రామంలో తీయబడిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీని ఉద్యేశించి పంచాయతీ కార్యదర్శి బుస్స శ్రీనివాస్ మాట్లాడుతూ... కాలుష్య నివారణ కోసం పచ్చని చెట్లు పెంచడం, లికార్బన్ మోనాక్సైడ్ వేలులువరించే వాహనాల అతిగా వినియోగం తగ్గించడం, క్లోరో ఫ్లోరో కార్బన్స్ వేలువరించే రిఫ్రిజిరేటర్స్ , ఎయిర్ కూలర్స్ %ఢ% ఎయిర్ కండిషనర్స్ వాడుకాన్ని క్రమేణ తగ్గించాలని మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడుకాన్ని మొత్తంగా నిషేధించాలని లేకపోతే పర్యావరణ సమతుల్యత దెబ్బతింటే మానవాళి మనుగడే ప్రశ్నార్థకం అవుతుందని పంచాయతీ కార్యదర్శి బుస్స శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు: జి. సభిత, యం. చైతన్య , ఆశా వర్కర్స్:భవాని, శ్రావణి , విఓఏ లు:స్వప్న, రజిత గ్రామపంచాయతీ సిబ్బంది:మల్లయ్య, ఎలీషా, పూల, మహేష్ మరియు మహిళ సంఘాల సభ్యులు , మహిళలు , యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ఇనుప రాతి ఘట్ల లో ట్రెక్కింగ్

**తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి జూన్ 5** జన విజ్ఞాన వేదిక , యునైటెడ్ ఫోరం ఫర్ ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ధర్మసాగర్ మండలంలోని దేవునూర ఇనుప రాతి గట్లలో ట్రెక్కింగ్ నిర్వహించారు. తదనంతరం శ్రవణ్ కుమార్ అధ్యక్షతన భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ మరియు కరువు స్థితిస్థాపకత అను అంశాన పర్యావరణ పరిరక్షణ సదస్సు నిర్వహించారు. ఇందులో జన విజ్ఞాన వేదిక పర్యావరణ విభాగం రాష్ట్ర కన్వీనర్ ధర్మ ప్రకాష్ రచించిన "దేవునూర ఇనుపరాతి అటవీ గట్టు హనుమకొండ కే ఆయువు పట్టు" అనే బుక్ లెట్ ను ఆవిష్కరించారు. శ్రవణ్ కుమార్, దుర్గాచార్యుల పర్యావరణ గీతాలు మరియు కవితలు ఆహుతులను అలరించాయి. సదస్సు ప్రధాన వక్త విశ్రాంత జంతుశాస్త్ర ఆచార్యులు డాక్టర్ రాములు మాట్లాడుతూ.. ప్రకృతి వనరుల సక్రమ వినియోగం తోనే మానవ మనుగడ ఉంటుంది. ప్రకృతి వనరులపై ఆధిపత్యం ప్రజల చేతుల్లో ఉండాలి అని అన్నారు. కీలక ఉపన్యాసం చేసిన విశ్రాంత అటవీ అధికారి పురుషోత్తం మాట్లాడుతూ.. దేవునూర్ ఇంపరాతి గట్లను రిజర్వ్ ఫారెస్ట్ గా ప్రకటించాలి ఈ ప్రాంతంలో ఇచ్చిన అక్రమ పట్టాలను రద్దుపరిచి అక్రమ మైనింగ్ అరికట్టాలి ధర్మసాగర్ చెరువు పరిసర సుందర కాకతీయ కట్టడాలను కలుపుకొని ఎకో టూరిజం గా అభివృద్ధి చేయాలి అన్నారు. దివంగత ప్రకృతి ప్రేమికులు నల్లల రాజయ్య,



ఎగ్గని నాగయ్యలకు సమావేశం సంతాపం తెలిపి నివాళులు అర్పించింది. ఇంకా ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నుండి , పర్యావరణ క్లబ్ల నుండి రాజు, రవీందర్ కిషోర్ ,నాగార్జున, తెలంగాణ రెసిడెన్షియల్ కళాశాలల ఆచార్యులు కుర్షిత్ అహ్మద్, విశ్రాంత మండల పరిషత్ అభివృద్ధి అధికారి బ్రహ్మచారి ఇగ్నైటెడ్ మైండ్స్ సంస్థ నుండి బిక్షపతి ,జగన్మోహన్ శ్రీనివాస్ స్థానిక గ్రీన్ వారియర్స్ కమలాకర్ స్వామి బృందం పాల్గొన్నారు

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

### - మనుషులు ఆరోగ్యంగా ఉండాలంటే విధిగా ప్రతి పౌరుడు మొక్కలు నాటాలి

### - పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి



**తెలంగాణ కెరటం హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 5** ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించి విధిగా ప్రతి పౌరుడు మొక్కలు నాటినట్లయితే కాలుష్యం తగ్గిపోయి మంచి వాతావరణం ఏర్పడుతుందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు బుధవారంప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తన నివాస ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలనిప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రతి పౌరునికి విజ్ఞప్తి చేస్తున్నాననిరాబోయే తరాన్ని పుట్టబోయే పిల్లల్ని ఆరోగ్యంగా రక్షించుకోవాలన్న మనం పీల్చే శ్వాస స్వచ్ఛంగా రావాలన్న ప్రతి పౌరుడు విధిగా మొక్కలు నాటి వృక్షంగా మారే విధంగా పెంచే బాధ్యత తీసుకోవాలని రాబోయే సమాజాన్ని కాపాడడంలో మనమంతా భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారుపిల్లలకు ప్రతి రోజు మొక్కలకు నీళ్ళు పోసే విధంగా అలవాటు చేయాలనిమనం మన పర్యావరణాన్ని రక్షించుకుంటే ఆ పర్యావరణం మనల్ని రక్షిస్తుంది.పర్యావరణాన్ని చెడగొట్టే విధంగా చెట్లు కత్తిరించడం మొక్కలు నాటకపోవడం ప్లాస్టిక్ వాడడం వల్ల ఇబ్బంది తలెత్తే అవకాశం ఉ ంటుందనిఇప్పటికే కాలుష్యం పెరిగి క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు సంఖ్య పెరిగి మరణాల సంఖ్య పర్యావరణం కారణంగా పెరుగుతుందనితెలంగాణ ప్రతి బిడ్డా ఈ రాష్ట్రాన్ని పచ్చదనంతో నింపి పర్యావరణాన్ని రక్షించుకొని కలుష్యరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందామని ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నానని మంత్రి అన్నారు

## 10 శాతం విరిగిన సన్న బియ్యం పంపిణీ చేయాలని -జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్




**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 5:** నిర్దేశించిన లక్ష్యం మేరకు వరి ధాన్యాన్ని సేకరించి 10 శాతం విరిగిన సన్న బియ్యం పంపిణీ చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా పౌరసరఫరాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. యాసంగి 2023-24 సీజన్లో సన్నరకం వరి ధాన్యం పొందిన మిల్లర్లతో ఆయన మాట్లాడారు. లక్ష్యాలు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. రైస్ మిల్లుల యజమానులు లక్ష్యాలను పూర్తి చేయకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా సివిల్ సప్లై అధికారి మల్లికార్జున బాబు, ఇన్చార్జి సివిల్ సప్లై మేనేజర్ నిత్యానందం, డిప్యూటీ తాసిల్దార్లు, రైస్ మిల్ యజమానులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి ఏ సి డి పి ఓ విజయలక్ష్మి



**తెలంగాణ కెరటం/ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కంబాలపల్లి సెక్టార్ పరిధిలోని బోడతండ గ్రామపంచాయతీలో ఏ సి డి పి ఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు మనుషులు ఆరోగ్యంగా ఉండాలంటే విధిగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ బి జ్యోతి పంచాయతీ కార్యదర్శి వెంకన్న. అంగన్వాడి టీచర్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది

## ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలి

### -కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మోపతయ్య



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 5):** డిసిసి అధ్యక్షులుగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ గత అసెంబ్లీ ఎన్నికల్లో నాగర్ కర్నూలు జిల్లాలో నాలుగు అసెంబ్లీ స్థానాలను గెలిపించుకుని అచ్చంపేట నియోజకవర్గం నుంచి 50 వేల మెజార్టీతో గెలుపొంది తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం కృషిచేసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డాక్టర్ వంశీకృష్ణ సేవలను గుర్తించి మంత్రి పదవి ఇవ్వాలని బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మోపతయ్య ఒక ప్రకటనలో కోరారు.

## "వడ్ల నందు" స్వగ్రామంలో 91 మరియు సొంత మండలంలో 500 పైచిలుకు ఓట్లతో బీజేపి మెజారిటీ



**తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 6** కాంగ్రెస్ కంచుకోటను బద్దలు కొట్టీ ధారూర్ మండలంలో చరిత్ర తిరగరాసిన బిజెపి పార్టీలకు అతీతంగా వడ్ల నందు నాయకత్వంలో ప్రత్యక్షంగా పరోక్షంగా పని చేసిన క్యాడర్.జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు కాంబినేషన్ లో వికారాబాద్ లో వికసించిన కమలం...

## పర్యావరణం దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన కాంగ్రెస్ నాయకులు




**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 5):** ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం లింగోటం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ అధికారులు గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని పిలుపునిస్తూ బాధ్యతతో నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని కోరుకోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అరుణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరామ్, యూత్ అధ్యక్షుడు జగదీశ్వర్, అంజి, శ్రీకాంత్, శ్రీను,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## నాగూర్ కర్నూలు ఎంపీ మల్లు రవి గెలుపుతో హర్షం వ్యక్తం చేసిన -కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్




**దుబ్బాక:జూన్05,(తెలంగాణ కెరటం)** నాగూర్ కర్నూలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపీగా మల్లు రవి ఘన విజయం సాధించడం పట్ల దుబ్బాక మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నాగూర్ కర్నూలు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవి ని భారీ మెజారిటీతో గెలిపించిన నాగూర్ కర్నూలు పార్లమెంట్ ఓటర్లకు ప్రజలకు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నమన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 8 ఎంపీ సిట్లను కైవసం చేసుకోవడం హర్షిస్తున్నామన్నారు.

## బీజేపీకి రాముడు గుణపాఠం చెప్పాడు:



**తెలంగాణ కెరటం కెరటం జిల్లా ప్రతినిధి 5**
%u+%: రాముడి పేరు మీద ఓట్లు యాచించిన బీజేపీనిరాముడు కూడా క్షమించలేదని సీఎం రేవంత్ అన్నారు.అందుకే అయోధ్య రామమందిరం ఉన్న ఫైజాబాద్‌లోకసభ నియోజకవర్గంలో ఆ పార్టీ ఓడిపోయిందనిగుర్తుచేశారు. 'రాముడి తలంబ్రాల పేరు మీద ఓట్లు కొల్లగొట్టాలనుకున్న బీజేపీని ప్రజలు ఓడగొట్టారు. ఆపార్టీ నేతలకు రాముడు గుణపాఠం చెప్పాడు. దేవుడిపేరు మీద రాజకీయాలు చేయొద్దు' అని మీడియాసమావేశంలో వ్యాఖ్యానించారు...



హైదరాబాద్ నాంపల్లి బిజెపి కార్యాలయంలో బీజేపీ తెలంగాణ సంఘటన మంత్రి చంద్రశేఖర్ జీ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఈటల రాజేందర్. ఈటలకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన చంద్రశేఖర్.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**తెలంగాణ కెరటం / ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి**
హైదరాబాద్ లోని సీఎం నివాసంలో వరంగల్ లోక్ సభ స్థానం నుండి భారీ మెజారిటీతో అఖండ విజయం సాధించిన డాక్టర్ కడియం కావ్య మరియు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలంగాణ పిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పార్లమెంట్ స్థానం నుండి భారీ మెజారిటీతో విజయం సాధించిన డాక్టర్ కడియం కావ్య కి శుభాకాంక్షలు తెలిపారు.వీరితో మంత్రులు ,ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు

## అనాథ పిల్లలకు దాతల అండ



అనాధ పిల్లలకు నగదు,నిత్యావసర సరుకులు అందిస్తున్న పోలీసులు,పత్రికా మిత్రులు

**తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : జూన్ 05**
కౌటాల మండలంలోని పార్డీ గ్రామానికి చెందిన మడావి దివాకర్ శారదలు ఇటీవల అనారోగ్యంతో మరణించ డంతో వారి ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారు. ఈ విషయం పత్రికల్లో ప్రచురితం కావడంతో పలువురు దాతలు పెద్ద మనస్సుతో సహృదయంతో తమ వంతు సహాయం అందించారు. అనాథలైన పిల్లలు నానమ్మ తాతయ్య మడావి విమలాబాయి- కాశీనాథ్ వద్ద ఉంటున్నారు. దాతలు అందించిన నగదు మరియు పోలీసు వారు తమ వంతు సహాకారం అందించి బుధవారం కౌటాల సిఐ సాదిక్ పాషా, ఎస్ఐ మధుకర్లు పత్రిక మిత్రులతో కలిసి 40,500 నగదు, 75 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను అందించారు. దీనికి ముందు దాతలు 4 క్వింటాళ్ల బియ్యం, 4వేల నగదు, నిత్యవసర సరుకులు, రెండు నెలల బాబుకు పాల పొడి డబ్బాలు అందించారు. మానవత్వం చాటి తమ వంతు సహాకారం అందించిన పెద్దలందరికి ఆనాథ పిల్లలు, వారి తాత, నానమ్మలు కృతజ్ఞతాభి వందనాలు తెలియచేసారు. సహాయం అందించిన వారిలో పత్రిక విలేకరులు తాళ పెల్లి అమోల్ గౌడ్, దుస్స మహేశ్వర ప్రసాద్, శ్రీనివాస్, సురేష్, నాగార్జున్, రాజు, విలాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ్ కి నేతకు దిక్కు లేకుండా పోయింది

**- BRS పార్టీకి నూకలు చెల్లాయి**
**- ఎంపీ ఎన్నికలలో ఒక్కసీటు సాధించలేని BRS పార్టీని 100 అడుగుల లోతులో బొంద పెట్టాం - BJP కి అయోధ్యలోనే ఘోర పరాజయం**
**- వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి**



**తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి**
వనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యేనేనే దేశ్ కి నేత అవుతానని కేంద్రంలో చక్రం తిప్పి కాంగ్రెస్ పార్టీని ఓడిస్తానని ప్రగల్బాలు పలికిన తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీకి నేడు రాష్ట్రంలో దిక్కులేకుండా పోయిందని... మంగళవారం నిర్వహించిన నాగర్ కర్నూల్ ఎంపీ ఎన్నికల ఓట్ల టిఆర్ఎస్ లెక్కింపులోపార్టీకి ఒక్కటంటే ఒక్క సీటు కూడా దక్కలేదని తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ పార్టీని 100 అడుగుల లోతులో తీసి బొంద పెట్టారని ఇకపై తెలంగాణ రాష్ట్రంలో. టిఆర్ఎస్ కంటికి కూడా కనిపించదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారుఎంపీ ఎన్నికల ఓట్ల లెక్కింపు అనంతరం డాక్టర్ మల్లు రవి విజయాన్ని పురస్కరించుకొని వనపర్తి రాజీవ్ గాంధీ చౌరస్తాలో మంగళవారం సాయంకాలం ఏర్పాటుచేసిన కృతజ్ఞత సభలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొని మాట్లాడారుతెలంగాణ ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ పట్ల నిర్లక్ష్యపు మాటలు మాట్లాడిన వనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారుఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం నైతికంగా కాంగ్రెస్ పార్టీని విజయం సాధించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారుకన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎమ్మెల్యేలైన నాకు వ్యతిరేకంగా పనిచేసిన ఇంటి దొంగల మాయ మాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీకి అమూల్యమైన ఓట్లు వేసి డాక్టర్ మల్లు రవి ని ఎంపీగా గెలిపించిన వనపర్తి నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు చెలియా చేస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు వనపర్తి ఎమ్మెల్యే కు మంచి పేరు రాకూడదని లేనిపోని ఆరోపణలు చేసినంతమాత్రాన వనపర్తి ప్రజలు నమ్మబోరని ఎమ్మెల్యే మేఘ రెడ్డి ని దీవించేందుకు ఆశీర్వదించేందుకు మేము ఎల్లవేళలా తోడు ఉంటామని నాగర్కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి ని గెలిపించి నిరూపించారని ఆయన పేర్కొన్నారు వనపర్తి నియోజకవర్గం ఎవరి తాత సొత్తు కాదని, తన తాతలు, తండ్రులు ఎవరు కూడా ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు కాలేదని కేవలం వనపర్తి ప్రజలు ఆశీర్వదించి ఈ ఎమ్మెల్యే పదవిని ఇచ్చారని ఆయన అన్నారు నేను నా తర్వాత నా ఇంటి వాళ్ళు అంటూ వారసత్వపు రాజకీయాలు చేసేందుకు వనపర్తి నియోజకవర్గ ప్రజలు మీకేం పట్టాలు రాసి ఇవ్వలేదని ఆయన విమర్శించారు వనపర్తి ప్రజలు మార్పు కోరుకున్నారని అలాంటి మార్పును చేసి నిరూపిస్తానని ఆయన అన్నారు అక్షింతలను అడ్డుపెట్టుకొని దేవుడి పేరు చెప్పి రాజకీయాలు చేసే బిజెపి పార్టీకి రామ మందిరం నిర్మించిన అయోధ్యలోనే పరాజయం ఎదురైందని బిజెపి అభ్యర్థి పై 45 వేల మెజారిటీతో ఇతర పార్టీకి చెందిన అభ్యర్థి గెలుపొందారని ఆయన అన్నారు భారతీయ జనతా పార్టీకి వచ్చిన ఓట్లన్నీ దేవుడు శ్రీరాముడివేనని బిజెపి పార్టీ వి కాదని ఆయన అన్నారు లోకల్ బాడీ ఎన్నికలలో బిజెపి ఒక్క సీటు కూడా గెలవలేదని ఆయన అన్నారు రాహుల్ గాంధీ చేపట్టిన కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర ఏదైతే ఉందో దాని కృషి ఫలితమే నేడు ఇండియా కూటమికి వచ్చిన సీట్లని ఎమ్మెల్యే పేర్కొన్నారు డాక్టర్ మల్లు రవి గారు ఎంపీగా ఎన్నికై క్యాబినెట్ మంత్రి అవుతారని దాంతో వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకునేందుకు సంపూర్ణ అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన వనపర్తి నియోజకవర్గ ప్రజలందరికీ డాక్టర్ మల్లు రావు గారి తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో శంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ పట్టణ కౌన్సిలర్ వెంకటేష్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, ధనలక్ష్మి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్రోల్మెంట్ ట్రైనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య



**తెలంగాణ కెరటం/ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి**
౦ గ్రూప్ వన్ ప్రిలిమినరీ ఎగ్జామ్స్ మహబూబాబాద్ జిల్లాలో మొత్తం 12 సెంటర్స్ లలో 4432 క్యాండిడేట్స్ హాజరుకాబోతున్నారు ఈ ఎగ్జామ్ లో ఎలాంటి అవకతవకలు తావు లేకుండా ఉండడానికి ముందస్తుగా ఈరోజు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ యందు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో గ్రూప్ వన్ క్యాండిడేట్స్ యొక్క ఫింగర్ ప్రింట్



ఎన్రోల్మెంట్ గురించి బయోమెట్రిక్ ఇన్విజి లెటర్ పోలీస్ కోఆర్డినేటర్ మహబూబాబాద్ అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య రీజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ సమక్షంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలీస్ బయోమెట్రిక్ ఆఫీసర్ వై సత్యనారాయణ ఇన్స్పెక్టర్ డి సి ఆర్ బి కొత్తగూడ ఎస్ఐ దిలీప్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది

## చిగురుమామిడి లో బిజెపి నాయకుల సంబరాలు

**- ఎంపి గా బండి సంజయ్ గెలుపుతో టపాసులు పేల్చి స్వీట్ లు పంపిణి చేసిన నాయకులు**





**తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 05**
కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ భారీ మెజార్టీ తో గెలిచిన సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలు,నాయకులు పెద్ద సంఖ్యలో చేరి బాణా సంచాలు, టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుపై భారీ మెజార్టీతో విజయం సాధించడం చాలా సంతోషం. హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల కంటే చిగురుమామిడి మండలం లో కాంగ్రెస్ కంటే బీజేపీకి ఎక్కువ ఓట్లు రావడం ఇక్కడి ప్రజల గొప్పతనం ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మరో సారి బండి సంజయ్ కుమార్ కు ప్రతి ఒక్కరూ తమ అమూల్య మైన ఓట్లు వేసి భారీ మెజార్టీ ఇచ్చిన చిగురుమామిడి మండల ప్రజలకు,బీజేపీ అభిమానులకు,నాయకులు, కార్యకర్తలు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు,దన్యవాదాలు తెలిపారు.ఎంపీ బండి సంజయ్ కుమార్ గారు చిగురుమామిడి మండలానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో మండలాన్ని ముందుకు నడిపించాలని ఇందుకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగోపాల్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి మరియు ఇతర నాయకులు అందరు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,సిద్దిపేట జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షులు బొమ్మగాణి సతీష్, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ జేరిపోతుల శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షులు కంది శంకర్,పదాల శ్రీనివాస్,ఓబీసీ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ చంద్రయ్య,బీజేపీ నాయకులు పోలోజు సంతోష్,మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్ , పైడిపల్లి అంజయ్య,ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు గర్దస్ సతీష్, నాయకులు బీమర లక్ష్మణ్,అధికార ప్రతినిధి గునుకుల మధుసూధన్ రెడ్డి,మండల కార్యదర్శి కంటే శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ లు భూదర్ధి మహేందర్, జంగా శ్రీనివాస్ రెడ్డి,బూత్ అధ్యక్షులు నిమ్మ రమాకాంత్ రెడ్డి,శ్యామకూర చేంద్ర శేఖర్, కోహేడ శేఖర్, పిరాల రవీందర్, గంద్రత్ రామన్న, పింగిళి రామన్న,నడిగొట్టు కిరణ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు

**- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝూన్సీ రెడ్డి**



**తెలంగాణ కెరటం/ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి**
వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య కు అత్యధిక మెజార్టీతో విజయం సాధించేందుకు అహర్నిశలు కృషి చేసి, కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజాప్రతినిధులకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝూన్సీ రాజేందర్ రెడ్డిలు అభినందనలు, కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారని తెలిపారు. అదే స్ఫూర్తితో ఎంపీ అభ్యర్థి కడియం కావ్య కు అండగా నిలిచి వరంగల్ పార్లమెంటులో పాలకుర్తి నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపుని తీసుకువచ్చారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకొని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని, ప్రతిపక్ష పార్టీల కు మట్టి కల్పించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు..

## పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించిన అధికారులకు కామారెడ్డి జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి జితేశ్ వి.పాటిల్ ధన్యవాదాలు



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 5:**
మంగళవారం పార్లమెంట్ ఎన్నికల లెక్కింపు విజయవంతమైన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారని పేర్కొన్నారు.

## ప్రజా తీర్పును గౌరవిస్తాం

**-చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్**

**తెలంగాణ కెరటం చేగుంట మండల ప్రతినిధి జూన్ 05:**
మెదక్ లోక్ సభ ఎన్నికల ఫలితాలలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని అన్నారు.ప్రజల బాగు కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



పనిచేస్తుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉమ్మడి మెదక్ జిల్లా మంత్రి కొండా సురేఖ,దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో దుబ్బాక నియోజకవర్గని చేగుంట మండలాన్ని అభివృద్ధి పతంలో నడిపించడానికి కృషి చేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ విజయం కోసం నీలం మధు ముదిరాజ్ కి ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికీ,కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్ పేరు పేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## అనుమతి లేని లే అవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయవద్దు

**- మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి**

**తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్ 05 :**
అనుమతి లేని లే అవుట్ల సర్వే నెం.790, 791, 792, 794 లలోని ప్లాట్లను కొనుగోలు చేయవద్దని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమ లే అవుట్లలోని ప్లాట్లకు అనుమతులు ఇవ్వబడవని, పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో ఎటువంటి మౌళిక వసతులకు సంబంధించిన అభివృద్ధి పనులు చేయబడవని పేర్కొన్నారు. ఇట్టి సర్వే నంబర్లలో ఎలాంటి రిజిస్ట్రేషన్ లు చేయకూడదని కోరుట్ల సబ్ రిజిస్టర్ కు లేఖ పంపినట్లు తెలిపారు. కావున ప్రజలు సహకరించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

# ప్రభుత్వ నిషేధిత గుట్కాలను స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు

**- గుట్కాలు అంబర్, బ్లూబుల్, ఎడి, బ్లాక్ సిగరెట్స్ విలువ 1,20,000/- వేల రూపాయలు**

**- చాకచక్యంగా పట్టుకున్న సిద్దిపేట టాస్కోర్స్ & గజ్వేల్ పోలీసులు**



**తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి**

**నిందితుని వివరాలు:** గర్గ్ సచిన్ అగర్వాల్ తండ్రి జయప్రకాష్ అగర్వాల్, ప్రస్తుత నివాసం గజ్వేల్. ఇమ్మడి రవికుమార్ తండ్రి సత్యనారాయణ, నివాసం గజ్వేల్ పట్టణం. ఈరోజు గజ్వేల్ పట్టణంలో పై నిందితులిద్దరూ వారి యొక్క హోల్ సేల్ కిరాణా షాపులలో ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు మరియు బ్లాక్ సిగరెట్స్ అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం రాగా టాస్క్ ఫోర్స్ అధికారులు సిబ్బంది గజ్వేల్ పోలీసులు కలసి కిరాణా షాపులో తనిఖీలు నిర్వహించగా ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు అంబర్, బ్లూబుల్, మరియు గుట్కా ప్యాకెట్లు బ్లాక్ సిగరెట్స్ మొత్తం విలువ 1,20,000/- వేల రూపాయల విలువ గలవి స్వాధీనం చేసుకున్నారు. పై నిందితుల పై గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించాడు ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రభుత్వం నిషేధించిన గుట్కాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఇసుక, అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు కలిగి ఉన్నా రవాణా చేసిన మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించాలి

**- డిఆర్డిఏ శ్రీనివాసరావు**



**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి జూన్ 5:** జిల్లాలో పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలో పాఠశాల ప్రారంభించే లోపు జూన్ 12వ తేదీలోపు అందించాలని ఏపీఎంలను డిఆర్డిఏ శ్రీనివాసరావు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని డిఆర్డిఏ కార్యాలయంలో ఏపీఎంలతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలం భారీగా కావలసిన క్లాతు కట్ చేయించుకుని కాజా బటన్లు వేయించుకొని ఎనిమిదో తేదీలోపు సంబంధిత హెడ్మాస్టర్లకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి , డిపిఎం మోహన్ కెనడి, ప్రకాష్ ,ఏపీఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు అలాట్మెంట్ ఆర్డర్ కాపీని అందజేసిన జిల్లా అధికారి విజయలక్ష్మి



**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి జూన్ 5:** జిల్లాలోని కార్పొరేట్ కళాశాలలో సీట్లు పొందిన విద్యార్థులకు జిల్లా అధికారి విజయలక్ష్మి చేతుల మీదుగా అలాట్మెంట్ ఆర్డర్ కాపీలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు విజయలక్ష్మి విద్యార్థులకు ఆర్డర్ కాపీని అందజేశారు.

# సిఈఐఆర్ టెక్నాలజీతో పోగొట్టుకున్న ఫోనును బాధితునికి అందజేసిన రాయపోల్ ఎస్సై రఘుపతి



**తెలంగాణ కెరటం:రాయపోల్ ప్రతినిధి:, జూన్ 05**

పోగోట్టుకున్న పోన్ ఆధునథమైన టెక్నాలజీ ఉపయోగించి బాధితునికి ఆదివారం రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి అందజేశారు. వివరాలోకి వెళితె రాయపోల్ మండల కేంద్రానికి చెందిన దయ్యాల నరేష్ వడ్డేపల్లి గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యంలో దయ్యాల నరేష్ ఫోను సుమారు 25 వేల రూపాయల ఫోను పడిపోయిందని నరేష్ రాయపోల్ పోలీసుల కు ఫిర్యాదు చేశారు . దీంతో రాయపోల్ పోలీసులను అశ్రయించి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ఆదునాథమైన సిఈఐఆర్ టెక్నాలజీ ఉ పయోగించి శుక్రవారం దయ్యాల నరేష్ పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను రికవరీ చేసి ఫిర్యాదు దారుడు నరేష్ కు ఎస్ఐ రఘుపతి సెల్ ఫోను అందజేశారు. పోలీసుల సేవల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారి కృషిని అభినందిస్తున్నారు. ఈసందర్భంగా ఎస్ఐ రఘుపతి మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తుల వద్ద నుండి సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్స్ కొనవద్దని ఎస్సై అన్నారు సెల్ ఫోన్ పోయిన వారు మీసేవలో దరఖాస్తు చేసి పోలీస్టేషన్లో దరఖాస్తు ఇస్తే విచారణ జరిపి వెంటనే సెల్ఫోన్ అందే విధంగా కృషి చేస్తామన్నారు. సెల్ ఫోన్ వాడతున్న వారు జాగ్రత్తగా ఉ ండాలని వాహనాలు నడిపేటప్పుడుసెల్ ఫోన్ మాట్లాడవద్దని అన్నారు ప్రజల కోసం పోలీసులు పని చేస్తున్నారని ప్రజలు కుడా శాంతి భద్రతల పరిరక్షణ కోసం సహకరం అందించాలన్నారు.

# ఉపాధి కూలీ మృతి

**- తాజా మాజీ సర్పంచి వేమ జనార్ధన్**

**తెలంగాణ కెరటం: దౌల్తాబాద్/ రాయపోల ప్రతినిధి: జూన్ 05**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేసేందుకు వెళ్లిన కూలీ మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది.



వివరాల్లోకి వెళితే.. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని చెట్ల నర్సం పల్లి గ్రామానికి చెందిన పస్సుల అనిత (34) రోజు లాగే. గ్రామంలో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పనులకు వెళ్లింది. పనిచేస్తుండగానే బురుగులు కకుతూ అక్కడికక్కడే మృతి చెందింది అనితకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తే దీపిక,దీక్ష, అనాధలయ్యారు తల్లి ఉదయం పూట జాతీయ ఉపాధి పని చేసుకుటు మిగతా సమయంలో కూలి పనులు చేస్తూ పిల్లలను పోషిస్తూ ఉండేదని గ్రామస్తులు తెలిపారు. వెంటనే ప్రభుత్వమే ఆదుకోవాలంటూ గ్రామస్థులు కోరారు.

# మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు పట్ల పాపన్నపేటలో సంబరాలు





**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి జూన్ 5:** భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు విజయోత్సవ సంబరాలను పాపన్నపేట మండల కేంద్రంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. నాయకులందరూ బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని బిజెపి పార్లమెంటు విజయం పట్ల హర్షతిరేఖాలు వ్యక్తపరిచారు.సంతోష్ చారి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రతిపక్షంలో ఉండి రైతులు కార్మికులు, విద్యార్థులు సబ్బన్న వర్గాల ప్రజలకు ఎవరికి ఏ రకమైన సమస్య వచ్చినా బిజెపి ముందుండి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా నిరసనలు ధర్నాలు రాస్తారోకోల రూపంలో ప్రజా సమస్యలపై గలమెత్తారని, ఏ రోజు అధికారం కోసం ఆరులు చాచలేదని ఎట్టకేలకు నరేంద్ర మోడీ గారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అదేవిధంగా నరేంద్ర మోడీ, చరిష్మా బిజెపి కార్యకర్తల కష్ట ఫలితంగా మెదక్ పార్లమెంట్ సీటు బిజెపి కైవసం చేసుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ విజయం కేవలం ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు అంకితం అని తెలియజేశారు. పాపన్నపేట మండలం నుండి సుమారు పదివేల ఓట్లు నరేంద్ర మోడీ గారి ఖాతాలో పడడం అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి బిజెపి మండల నాయకులు పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఆకుల సుధాకర్ మండల ఉపాధ్యక్షుడు బొక్కల భాగేష్ ,ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వడ్లభాగేష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు ప్రకాష్ నాయక్, బూత్ అధ్యక్షుడు పెంటయ్య, మల్లేశం, దుర్గయ్య ,శంకర్ గౌడ్, దస్తయ్య, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెదక్ లో కష్టపడ్డాం

**-తృటిలో చేజార్చుకున్నాం -బిఆర్ఎస్,బిజెపి కుమ్మక్కు వల్ల ఇలా జరిగింది**

**-ఓడిపోయామనే బెంగ వద్దు -నీకు నేనున్నా పార్టీ అండగా ఉంది**

**-నిత్యం ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకో**

**-నీలం మధుకు భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**దుబ్బాక:జూన్05,(తెలంగాణ కెరటం)**

మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులను కలుపుకుని నీలం మధు కష్టపడి పని చేసినా తృటిలో సీటు ను చేజార్చుకున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.పార్లమెంట్ ఫలితాలు వెలువడిన సంధర్భంగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మంత్రి కొండా సురేఖతో కలిసి బుధవారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఓటమి పట్ల బెంగ పడాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీలం మధు ను సముదాయించారు.విజయం దగ్గర దాకా వచ్చి చేజారిందని అంతమాత్రాన బాధపడాల్సిన పనిలేదన్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చెమటోడ్చి కష్టపడిన తృటిలో విజయం చేజారిందని తెలిపారు. ఓటమికి సంబంధించిన కారణాలను విశ్లేషణ చేసుకొని సమన్వయంతో ముందుకు వెళ్తూ ప్రజా పాలనలో పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని నీలం మధుకు సీఎం సూచించారు.నీలం మధు కు నేనున్నానని, కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన నాయకులకు, కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# మండలాలకు చేరుతున్న పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు

**- ఈనెల 6 నుంచి 19 వరకు బడిబాట : డిఇఓ గోవిందరాజులు**




**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 5)** ఈ నెల 12న పాఠశాలలు ప్రారంభం కాగానే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేసేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని టెస్ట్ బుక్స్ గోదాం నుండి జిల్లాలోని వివిధ మండలాలకు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని డిఈఓ గోవిందరాజులుప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం 1వ తరగతి నుండి 10వ తరగతి వరకుపాఠ్యపుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలు, బోధన ఎక్స్ట్రా కరికులరం పుస్తకాలను మండల కేంద్రంలోని యంఈఓ కార్యాలయాలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారూ. డిఈవో గోవిందరాజులు మాట్లాడుతూ రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు అన్ని మండలాల కేంద్రాలకు చేరుతాయని, పాఠశాలలు తెరవగానే విద్యార్థులకు పంపిణీ చేసేలా ఆయా పాఠశాలల హెచ్ఎంలకు పుస్తకాలను ముందుగానే పంపిణీ చేయాలని తెలిపారు. ఈనెల 6వ తేదీ నుంచి బడిబాట ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెస్ట్ బుక్స్ మేనేజర్ కురుమయ్య, పర్యవేక్షకులు నాగేందర్, టీచర్ వెంకటేశ్వర శెట్టి, సిబ్బంది సునీల్, సాయి తదితరులు ఉన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని




**తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 05** చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో డబ్ల్యూ. డబ్ల్యూ. ఎఫ్ - నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి బి. సి. ఐ మరియు ఎస్. యల్. యమ్.ప్రాజెక్టు ఆధ్వర్యంలో గ్రామ రైతులతో కలిసి18 రకాల విత్తనాలతో 6000 విత్తన బంతులు (సీడ్ బాల్స్ )ని తయారుచేసి పాండవుల గుట్ట పొట్టి గుట్టలపై వేయడం జరిగింది. దీనివల్ల వర్షం పడినప్పుడు విత్తనాలు మొలకెత్తి మొక్కలుగా తయారై రానున్న కాలంలో ఈ చెట్లు పండ్లు,కాయలు కాయడం వల్ల వన్యప్రాణులకు ఆహారంగా ఉపయోగపడుతుంది. వాటికి ఆహారం సమృద్ధిగా దొరకడం వల్ల రైతుల యొక్క పంట పొలాలు నష్టం చేయకుండా ఉండును. దీనివల్ల జీవవైవిధ్యం పెంపొందించుకోవచ్చని అలాగే రైతులందరూ ఉన్న చెట్లను కాపాడుకుంటూ అందరూ పండ్లు, ఇతర మొక్కలను నాటుకోవడం వల్ల వర్షాలు అధికంగా కురుస్తాయని , వాతావరణంలో ఉన్న వేడిని మరియు పర్యావరణ కాలుష్యం తగ్గిస్తాయని పి.యు మేనేజర్ సింధు గారు తెలుపడం జరిగింది . ఈ కార్యక్రమంలో సమన్వయ కర్తలు రామారావు, విష్ణువు, రమేష్,సాయికిరణ్, తిరుపతి, శ్రీనివాస్,జితేందరరెడ్డి, మౌనిక, మమత, సోనీ, రజితమరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# బి ఆర్ ఎస్ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్



**తెలంగాణ కెరటం: రాయపోలు ప్రతినిధి :జూన్05**

రాయపోల్ మండల కేంద్రానికి చెందిన ఉమ్మడి మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకింది మంజూరు మంగళవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ బుధవారం రాయపోల్ లో మంజూరును పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన మంజూరు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ మాట్లాడుతూ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా తాము వెంటనే స్పందించి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామన్నారు. గత 30 సంవత్సరాల నుంచి పదవి ఉన్నా లేకున్నా పేదల పక్షాన ఉంటూ కృషి చేయడం జరుగుతుందన్నారు. పేదలకు సేవ చేయడంతోనే సంతోషం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కాగా రాయపోల్ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాల సత్తయ్య కుటుంబానికి పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పేదలకు ఎలాంటి ఆపద వచ్చిన తనకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే పార్టీలకు అతీతంగా మానవత్వమే లక్ష్యంగా పనిచేస్తూ పేదల పక్షాన ఉంటామని పేర్కొన్నారు.

# నైతిక విజయం మనదే అని రాజిరెడ్డి అన్నారు



**తెలంగాణ కెరటం నర్సాపూర్ ఇన్చార్జ్ జూన్ 5**

నర్సాపూర్ ఆవుల రాజిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి గడిచిన పార్లమెంట్ ఎన్నికలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా పాలన,ఆరు గ్యారెంటీలను చూసి నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు నియోజకవర్గంలో 18 వేల పైచిలుకు ఓట్లను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఆదిఖ్యతను అందించారని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొరకు పనిచేసిన కార్యకర్తలకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తోనే వెనుకబడిందని అన్నారు.పార్లమెంట్ పరిధిలో బి ఆర్ యస్ ఓట్ల శాతం ఎందుకు తగ్గిందని బారాస కార్యకర్తలు ఆలోచించాలని అన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో 80 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందిన వ్యక్తి నియోజకవర్గంలో పార్లమెంటు ఎన్నికల్లో కేవలం 2,300 మెజారిటీకి దిగజారిందని అన్నారు. హరీష్ రావు,సునీత రెడ్డి భవిష్యత్తు కాదు, కార్యకర్తల భవిష్యత్తు నష్టమవుతుందని ఈ సందర్భంగా అన్నారు.సునీత రెడ్డికి పార్టీలు మరడం కొత్తకాదు అన్నారు. నియోజకవర్గంలో బి ఆర్ యస్ విపరీతమైన డబ్బు ప్రభావాన్ని చూపింది అనీ అయిన ఆ పార్టీని నమ్మేస్థితిలో ప్రజలు లేరని అన్నారు. సాంకేతికంగా మధు ఓడిపోయిన, నైతిక విజయం మధుదే అని వారు అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటామని, వారి అభ్యున్నతికి నిరంతంగా కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,సుహాసిని రెడ్డి, రవీందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

